1St Year
Happy Work Anniversary.

షణ్ముఖ
RNI : APTEL / 2023 / 89152
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక


Good for Health
Best for Readers

సంపుటి : 2 సంచిక : 274 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 12 సెప్టెంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 274 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 12 September 2025 PAGES : 8 PRICE : 3/-

## మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి వైదొలిగిన రాధాకృష్ణన్

ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన నేపథ్యంలో రాజీనామా

నేడు ఉపరాష్ట్రపతిగా ప్రమాణం చేయనున్న రాధాకృష్ణన్

గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు మహారాష్ట్ర అదనపు బాధ్యతలు



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,సెప్టెంబర్ 11)**

భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సీపీ రాధాకృష్ణన్ గురువారం మహారాష్ట్ర గవర్నర్ పదవికి రాజీనామా చేశారు. ఉపరాష్ట్రపతిగా నూతన బాధ్యతలు చేపట్టనున్న నేపథ్యంలో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం నాడు ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరగనున్న కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు.

రాధాకృష్ణన్ రాజీనామాతో ఖాళీ అయిన మహారాష్ట్ర గవర్నర్ పదవికి తాత్కాలిక ఏర్పాట్లు చేశారు. గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు మహారాష్ట్ర బాధ్యతలను అదనంగా అప్పగిస్తూ రాష్ట్రపతి భవన్ ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మొత్తం 752 ఓట్లకు గాను ఆయనకు 452 ఓట్లు లభించాయి.మహారాష్ట్ర రాజ్ భవన్‌లో రాధాకృష్ణన్‌కు నిన్న సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను రాజీపడని జాతీయవాదినని స్పష్టం చేశారు. గవర్నర్‌గా కొనసాగిన 13 నెలల కాలాన్ని ప్రజాజీవితంలో సంతోషకరమైన సమయంగా అభివర్ణించారు. పరిపాలనాపరంగా, రాజకీయంగా మహారాష్ట్ర తనకు ఎంతో నేర్పిందని ఆయన అన్నారు.

## అనంతపురం సభతో వైకాపా దుకాణం మూతపడినట్లే: మంత్రి గొట్టిపాటి



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 11)**

'సూపర్ 6.. సూపర్ హిట్' సభకు ప్రజలు పెద్దఎత్తున మద్దతు పలికారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అనంతపురం సభతో వైకాపా దుకాణం మూతపడినట్లే అని చెప్పారు. ప్రజల స్పందన చూసి జగన్‌కు అసహనం పెరిగిపోయిందని విమర్శించారు.

"ప్రజలు బుద్ధి చెప్పినా తన సైకోయిజం మారలేదని జగన్ నిరూపించారు. ఆయన మళ్లీ అధికారంలోకి రావడం కల్లే. యూరియా కొరతపై రైతు పోరు అంటూ వైకాపా హడావిడి చేసింది.


## కాకాణి భూ దోపిడీని త్వరలో ఆధారాలతో బయటపెడతా: సోమిరెడ్డి

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 11)**

తెదేపాపై విమర్శలు చేయడమే మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పనిగా పెట్టుకున్నారని తెదేపా సీనియర్ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. నెల్లూరులో సాగరమాల నేషనల్ హైవే పనులు అద్భుతంగా జరుగుతున్నాయని చెప్పారు. కాకాణి భూ దోపిడీని త్వరలో ఆధారాలతో బయటపెడతానని తెలిపారు. కోర్టు తీర్పును పట్టించుకోని ఆయన బెయిల్ రద్దు చేయాలన్నారు. సీఎం చంద్రబాబుపై ఆరోపణలు చేసే అర్హత కాకాణికి లేదన్నారు.



# నేడు ఉపరాష్ట్రపతి ప్రమాణ స్వీకారం...



## ఢిల్లీ వెళ్లిన సీఎం చంద్రబాబు

హస్తినకు పయనమైన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు

ఉపరాష్ట్రపతి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి చంద్రబాబుకు ఆహ్వానం

ఎన్డీఏ భాగస్వామ్య పక్ష నేతగా హాజరు

కార్యక్రమం తర్వాత తిరిగి అమరావతికి పయనం

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 11)**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. నేడు నూతన ఉప రాష్ట్రపతి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆయన హస్తినకు బయలుదేరారు. గురువారం సాయంత్రం 6:30 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుంచి ఆయన ప్రత్యేక విమానంలో ఢిల్లీకి పయనమయ్యారు. శుక్రవారం ఢిల్లీలో భారత నూతన ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ఎన్డీఏ భాగస్వామ్య పక్ష నేత హోదాలో ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరు కానున్నారు. కేంద్ర ప్రభుత్వ వర్గాల నుంచి అందిన ఆహ్వానం మేరకు ఆయన ఈ పర్యటన చేపట్టారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం ముగిసిన అనంతరం ఆయన తిరిగి అమరావతికి బయలుదేరతారని ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాలు తెలిపాయి.

## వచ్చే ఎన్నికల్లో వైకాపా డకౌట్ ఖాయం మంత్రి డీబీవీ స్వామి

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, సెప్టెంబర్ 11)**



వచ్చే ఎన్నికల్లో వైకాపా డకౌట్ ఖాయమని ఏపీ మంత్రి డీబీవీ స్వామి అన్నారు. రాష్ట్రంలో వైకాపాకు భవిష్యత్ లేదని జగన్‌కు అర్థమైందన్నారు. బుధవారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన అసహనం బయటపడిందని చెప్పారు.

"ఎన్ని కష్టాలు ఉన్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం. నవరత్నాల్లో ఒక్క రత్నమైనా జగన్ కోతల్లేకుండా అమలు చేశారా?ఆయనకు క్విడ్ ప్రోకో తప్ప పీపీపీ అంటే కనీసం అర్థం తెలుసా?మెడికల్ కాలేజీ టెండర్లలో పాల్గొనవద్దని బెదిరిస్తారా?ప్రజల కోసమే పీపీపీ మోడ్‌లో మెడికల్ కాలేజీల నిర్మాణం జరుగుతాయి. జగన్ వైఖరి నచ్చకే ప్రజలు వైకాపాను పాతాళంలోకి నెట్టారు" అని డీబీవీ స్వామి అన్నారు.

## భారత్‌తో 'మసాలా డీల్' కోసం ట్రంప్ టారిఫ్ గేమ్స్..



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,సెప్టెంబర్ 11)**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హఠాత్తుగా భారత్‌పై అక్కసు వెళ్లగక్కడం ఓ వ్యూహం ప్రకారమే చేస్తున్నారు. ఒక దశలో ఆయన ఐరోపా సమాఖ్య కు కూడా భారత్‌పై 100శాతం పన్నులు విధించాలని డిమాండ్ చేశారు. మాస్కోను శిక్షించాలంటే ఇలా చేయాలంటూ ఓ వింత వాదన వినిపించారు. ఆ తర్వాత ప్రధాని మోదీ తన మిత్రుడని.. భారత్‌తో ఓ ఒప్పందం కుదురుతుందని మళ్లీ స్వరం మార్చారు. గతంలో అమెరికా ఇటువంటి వైఖరిని అనుసరించడాన్ని భారత్ చూసింది. ఓ చేతిలో క్యారెట్, మరో చేతిలో కర్ర పట్టుకొన్న చందాన దీని వ్యవహారశైలి ఉంది. భారత్ విషయంలో తియ్యటి కబుర్లు చెబుతూనే.. ఐరోపా సమాఖ్యను ఉసిగొల్పుతున్నారు.

ట్రంప్ మాటలు నిజమే అని నమ్మడం ప్రమాదకరమని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడ్డారు. సరళంగా జరుగుతున్న భారత్-అమెరికా వాణిజ్య చర్చలు.. ఆయన పరస్పర విరుద్ధ ప్రకటనల కారణంగా సంక్లిష్టంగా మారాయన్నారు. ఐరోపా సమాఖ్యను ఉసిగొల్పడం, భారత్‌తో చర్చలు జరుపుతానని చెప్పడం, టారిఫ్‌లను 50శాతానికి పెంచడం దీనికి బలమైన ఉదాహరణలుగా కనిపిస్తున్నాయి. భారత్‌ను మసాలా డీల్స్‌మ్యూచువల్లీ అగ్రీడ్ సెటిల్‌మెంట్స్ అచీవ్డ్ థ్రూ లివరేజ్డ్ ఆర్మ్-ట్విస్టింగ్) ట్రాప్‌లోకి నెట్టాలని ప్రయత్నిస్తున్నారని ఇప్పటికే నివేదికలు వెలువడ్డాయి. అంటే అధికార బలంతో పరస్పర అంగీకారంతో ఒప్పందాలు చేసుకొనేలా ఒత్తిడి పెంచడం. వీటిని చేసుకొంటే భారత్‌కు ఎటువంటి ప్రయోజనం ఉండదని పేర్కొన్నాయి. కేవలం ట్రంప్ చేష్టలను తాత్కాలికంగా ఆపించేందుకు.. మన ఎగుమతిదారులను బలి చేయాల్సి ఉంటుందని.. భవిష్యత్తులో వాషింగ్టన్ కుట్రలకు వారు మరింత తేలిగా బాధితులవుతారని హెచ్చరించాయి.

**నాడు జీటీఆర్ఐ ఏం చెప్పిందంటే..**

ట్రంప్ కార్యవర్గం ముఖ్యంగా భారత్‌లో వ్యవసాయ రంగంలో వాటా కోసం తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెంచుతుందని ఇప్పటికే గ్లోబల్ ట్రేడ్ రీసెర్చి ఇనిషియేటివ్ కూడా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ జులైలో ఓ నివేదిక విడుదల చేసింది. ట్రంప్ కార్యవర్గం ఆశిస్తున్న డీల్స్ రాజకీయంగా

## భరతమాత అభ్యున్నతికి అంకితమైన భాగవత్

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,సెప్టెంబర్ 11)**

ఈరోజు సెప్టెంబరు 11. ఇది రెండు పరస్పర విరుద్ధ స్మృతులను మనోఫలకంపైకి తెస్తుంది. 1893 సెప్టెంబరు 11న స్వామీ వివేకానంద షికాగోలో 'నా అమెరికన్ సోదర సోదరీమణులారా!' అంటూ చేసిన ప్రసంగం వేల హృదయాలను కదిలించింది. వివేకానందుడు భారతదేశ ఆధ్యాత్మిక వారసత్వాన్ని పాశ్చాత్య ప్రపంచానికి పరిచయం చేసి, సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని చాటారు. ఈ తేదీతో చిరస్థాయిగా నిలిచిపోయిన మొదటి జ్ఞాపకం అదే. ఇదే సెప్టెంబరు 11న వివేకానందుడి సందేశానికి పూర్తి భిన్నంగా.. అమెరికాపై ఉగ్రదాడి జరిగి చేదు జ్ఞాపకాలు మిగిల్చింది. సెప్టెంబరు 11ను మరో కారణంతోనూ గుర్తుంచుకోవాలి. ఈరోజు.. లక్షలమంది రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆరెస్సెస్) కార్యకర్తలకు పరమ పూజ్యనీయుడైన సర్ సంఘ్ చాలక్ మోహన్ భాగవత్ 75వ జన్మదినం. మరొక విశేషమేమంటే.. ఇది ఆరెస్సెస్ శతజయంతి సంవత్సరం. ఈ రెండు శుభ సందర్భాలను పురస్కరించుకుని నేను భాగవత్ జీకి శుభాభివందనలు చెబుతున్నాను.

**పేదల కష్టాలపై సంపూర్ణ అవగాహన :** మోహన్ భాగవత్ జీ ఆరెస్సెస్‌లో చేరిన కొత్తల్లో దేశంలో ఎమర్జెన్సీ అంధకార యుగం నడుస్తోంది. ప్రజాస్వామ్యం కోసం, దేశ ప్రగతి కోసం కట్టుబడిన వ్యక్తులందరూ ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడారు. మోహన్ జీతోపాటు వేలమంది సంఘ్ కార్యకర్తలు ఈ పోరాటంలో ఎంతో చురుగ్గా పాల్గొన్నారు. మహారాష్ట్రలో అత్యంత వెనుకబడిన విదర్భ ప్రాంతంలోని పల్లెల్లో చేపట్టిన సేవా కార్యక్రమాల వల్ల పేద, బడుగు వర్గాల కష్టనష్టాలను మోహన్ జీ పూర్తిగా ఆకళింపు చేసుకున్నారు. తర్వాత



## నేపాల్ నుంచి ఏపీ వాసుల తరలింపు.. వరుసగా రెండోరోజు మంత్రి లోకేశ్ సమీక్ష

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 11)**

నేపాల్‌లో చిక్కుకున్న ఏపీ వాసులను సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావడంపై మంత్రి నారా లోకేశ్ రెండో రోజు సమీక్ష నిర్వహించారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ సెంటర్ నుంచి సహచర మంత్రులు వంగలపూడి అనిత, కందుల దుర్గేష్‌తో కలిసి అధికారులతో వివిధ అంశాలపై చర్చించారు. పరిస్థితులను



## యూరియా పంపిణీపై వైకాపా అసత్యాలు చెబుతోంది

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, సెప్టెంబర్ 11)**



యూరియా పంపిణీపై వైకాపా నేతలు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఏపీ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. తెదేపా కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "యూరియా పంపిణీలో అవినీతి జరిగిందని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారు. రూ.250 కోట్ల అవినీతి జరిగిందని అసత్యాలు చెబుతున్నారు. రూ.300 బస్తాను.. రూ.500కు విక్రయిస్తున్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రైతు సేవా కేంద్రాల్లో యూరియా బస్తాపై అదనంగా ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు. గుడిపల్లెలో యూరియా పంపిణీలో సమస్య ఉందని రాశారు. గుడిపల్లెకు వెళ్దాం.. రైతులనే అడుగుదాం. ప్రస్తుతం ఎక్కడా యూరియా పంపిణీలో సమస్య లేదు" అని అచ్చెన్నాయుడు వివరించారు.

# మరో 5 విమానాశ్రయాల్లో సత్వర ఇమ్మిగ్రేషన్ విధానం

## వర్చువల్‌గా ప్రారంభించిన అమిత్ షా



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,సెప్టెంబర్ 11) విదేశాలకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం విమానాశ్రయాల్లో ఇమ్మిగ్రేషన్ ప్రక్రియను సులభతరం చేయడానికి తీసుకొచ్చిన 'ది ఫాస్ట్ ట్రాక్ ఇమ్మిగ్రేషన్ ట్రస్టెడ్ ట్రావెలర్ ప్రోగ్రామ్ (ఎఫ్‌టీఐ-టీటీపీ)' మరో అయిదు విమానాశ్రయాల్లో అందుబాటులోకి వచ్చింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా గురువారం వర్చువల్‌గా దీన్ని ప్రారంభించారు. 2024 జులైలో దిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలుత ఎఫ్‌టీఐ-టీటీపీని ప్రవేశపెట్టారు. అనంతరం ముంబయి, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు, హైదరాబాద్, కొచ్చిన్, అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులలో ఇది అందుబాటులోకి వచ్చింది. తాజాగా ఈ విధానాన్ని లఖ్‌నవూ, తిరువనంతపురం, తిరుచిరాపల్లి, కోజికోడ్, అమృత్‌సర్ విమానాశ్రయాల్లో ప్రవేశపెట్టారు. దాంతో ఇప్పుడు మొత్తం 13 ఎయిర్‌పోర్టులలో ఎఫ్‌టీఐ-టీటీపీ అందుబాటులోకి వచ్చిందని, ఇమ్మిగ్రేషన్ ప్రక్రియ కోసం ప్రయాణికులు ఇక ఆయా చోట్ల ఎక్కువ సేపు నిరీక్షించాల్సిన అవసరం లేదని అమిత్ షా పేర్కొన్నారు. కేవలం 30 సెకన్లలోనే ఇమ్మిగ్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. కాగా, భారతీయ పాస్‌పోర్టు కలిగిన వారు, ఓవర్సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా(ఓసీఐ) కార్డుదారులు పోర్టల్‌లో ముందుగా వివరాలు నమోదు చేసుకోవడం ద్వారా దీన్ని ఉపయోగించుకోవచ్చు.

# కిశోర బాలికల భవితకు అందరూ కృషి చేయాలి




(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, సెప్టెంబరు 11)

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం బాలల రక్షణ అధికారి శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో కిషోర వికాసం కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా సిడిపిఓ బి సుశీల దేవి మాట్లాడుతూ బాల్య వివాహాలను నివారించడానికి బాలికల సాధికారత కోసం ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని బాలికలకు వ్యక్తిగత శుభ్రత పౌష్టికాహారం రక్తహీనత ఆరోగ్యకరమైన జీవనశైలి రక్షణ చట్టాలపై అవగాహన కల్పిస్తుందని తెలిపారు. చిన్న వయసులోనే వివాహాలు చేసుకోవడం వల్ల కలిగే శారీరక మానసిక సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్వైజర్ విక్టోరియా, ఎంఎస్‌కేలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొదటి పేజీ తరువాయి

# అనంతపురం సభతో వైకాపా దుకాణం మూతపడినట్లే: మంత్రి గొట్టిపాటి

ఆ పార్టీ ఐదేళ్ల పాలనలో ఒక్క పనీ చేయలేదు.. ఎవరైనా చేసినా ఓర్వలేదు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని దోపిడీ చేయాలన్నదే జగన్ లక్ష్యం. ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందించాలన్నదే చంద్రబాబు ధ్యేయం. ఇద్దరి నాయకుల మధ్య తేడా ప్రజలకు బాగా తెలుసు" అని గొట్టిపాటి రవికుమార్ అన్నారు.

# కాకాణి భూ దోపిడీని త్వరలో ఆధారాలతో బయటపెడతా: సోమిరెడ్డి

లిక్కర్ స్కామ్‌లో వైకాపా నేతలు రూ.3 వేల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు . అనంతపురంలో నిర్వహించిన 'సూపర్ సిక్స్.. సూపర్ హిట్' సభను ప్రజలు విజయవంతం చేశారన్నారు.

# భరతమాత అభ్యున్నతికి అంకితమైన భాగవత్

ఆయన తన అకుంఠిత దీక్ష, నిరంతర కృషి ద్వారా ఆరెస్సెస్‌లో ఉన్నత స్థానాలకు ఎదిగారు. బిహార్ పల్లెల్లో చేపట్టిన సేవాకార్యక్రమాలు ఆయనకు ప్రజల మౌలిక సమస్యలపై లోతైన అవగాహనను ఏర్పరిచాయి. 2000 సంవత్సరంలో సర్ కార్యవాహ్ పదవి చేపట్టి జటిలమైన కార్యాలను నేర్పుగా నిర్వహించారు. 2009లో సర్ సంఘ్ చాలక్‌గా ఆరెస్సెస్ అగ్రపదవి చేపట్టారు. సర్ సంఘ్ చాలక్ అంటే కేవలం సంస్థాగత కార్యక్రమాలను చక్కబెట్టే నాయకుడు మాత్రమే కాదు.. వ్యక్తిగత సుఖదుఃఖాలను పక్కనబెట్టి లక్ష్యశుద్ధితో భరతమాత కోసం మొక్కవోని దీక్షతో అహర్నిశలు శ్రమించే వ్యక్తులే ఈ పదవిని నిర్వహిస్తారు. అత్యంత బరువు బాధ్యతలతో కూడిన ఈ పదవికి మోహన్ జీ పూర్తి న్యాయం చేస్తున్నారు. తన బలాబలాలను, మేధా పటిమను, సహానుభూతితో కూడిన నాయకత్వాన్ని అంకితం చేస్తున్నారు. దేశంకన్నా మరేదీ మిన్న కాదని చాటుతున్నారు.

**ఆయనొక వటవృక్షం :** భారత సంస్కృతినీ, జాతి ఆత్మనూ జవజీవాలతో తొణికిసలాడేట్లు చేసే వటవృక్షం ఆరెస్సెస్. ఈ విలువలను ముందుకు తీసుకుపోవడానికి మోహన్ జీ నిత్యం, నిబద్ధతతో కృషి చేస్తున్నారు. మోహన్ జీ వ్యక్తిత్వానికి మరింత వన్నె తెచ్చే లక్షణం- ఆయన మృదుభాషిత్వం. అవతలివారు చెప్పేది శ్రద్ధగా ఆలకించే లక్షణం ఆయనకుంది. ఇవి ఆయన వ్యక్తిత్వానికీ, నాయకత్వ పటిమకూ బలమైన పునాదినిస్తున్నాయి. స్వచ్ఛ భారత్, బేటీ బచావో బేటీ పఢావో వంటి ఉద్యమాలలో యావత్ ఆరెస్సెస్ కుటుంబం పూర్తి అంకిత భావంతో మమేకమయ్యేట్లు మోహన్ జీ శ్రద్ధ తీసుకోవడం ప్రశంసనీయం. సమాజ శ్రేయస్సు కోసం పంచ పరివర్తనలు సాధించాలని ఆయన పిలుపు ఇచ్చారు. సామాజిక సామరస్యం, కుటుంబ విలువల పరిరక్షణ, పర్యావరణ స్పృహ, జాతి గౌరవం, పౌర విధుల పాటింపు- అనేవి పంచ పరివర్తనలు. ఇవి భారతీయులందరికీ అనుసరణీయ విలువలు. భారతదేశాన్ని బలీయంగా, సుసంపన్నంగా నిలపడానికి కావలసిన స్పష్టమైన దార్శనికత, నిర్ణయాత్మక కార్యాచరణలు మోహన్ జీలో మూర్తీభవించాయి. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని ఆయన విశ్వసిస్తారు కాబట్టి ఏక్ భారత్-శ్రేష్ఠ భారత్ అనే నినాదాన్ని మనసావాచా కర్మణా పాటిస్తారు. విధినిర్వహణలో ఎంతగా తీరికలేకుండా ఉన్నా కూడా సంగీతగానాలపై అనురక్తిని కొనసాగిస్తారు. మోహన్ జీకి అనేక వాయిద్యాలలో అభినివేశం ఉంది.

ప్రసంగాల్లో, ఇతరులతో సంభాషణలలో ఆయన పఠనాసక్తి ప్రతిబింబిస్తుంది. మరికొన్ని రోజుల్లో ఆరెస్సెస్ వందవ పడిలో ప్రవేశిస్తుంది. విజయ దశమి, గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి, ఆరెస్సెస్ శతజయంత్యుత్సవం ఒకేరోజు జరగడం ఆనందదాయకం. వసుధైవ కుటుంబకం స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనం భాగవత్ జీ. దీర్ఘాయుష్షుతో, చెదరని శక్తి-ఉత్సాహాలతో భరతమాత సేవలో ఆయన తరించాలని మనసారా కోరుకుంటున్నా.

**రాజీలేని పయనం :** ఆరెస్సెస్ ఆదర్శాలు, సిద్ధాంతాల విషయంలో భాగవత్ ఎన్నడూ రాజీపడకుండా అత్యంత జటిలమైన పరిణామాల మధ్య కూడా సంస్థను సమర్థంగా ముందుకు నడిపారు. యువజనులను పెద్దసంఖ్యలో ఆరెస్సెస్ వైపు ఆకర్షించారు. ఈ డిజిటల్ యుగంలోనూ తరచూ మాటామంతీ జరుపుతూ ప్రజలకు బాగా దగ్గరవుతున్నారు. యూనిఫాం మొదలుకొని శిక్షణ శిబిరాల వరకు సంస్థాగతంగా పలు మార్పులు తీసుకొచ్చి వందేళ్ల ఆరెస్సెస్ యాత్రలో రూపాంతరీకరణకు సారథి అయ్యారు. కొవిడ్ కాలంలో ఆరెస్సెస్ తరఫున సంప్రదాయ సేవా కార్యక్రమాల నిర్వహణ కష్టం కావడంతో ఆధునిక సాంకేతికతతో అడ్డంకులను అధిగమించారు. అనేక వైద్య శిబిరాలను నిర్వహించారు. వ్యక్తిగత ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా ప్రజలను కాపాడటానికి వేలమంది కార్యకర్తలు బరిలో దిగారు. వారిలో చాలామంది ప్రాణాలు కోల్పోయారు కూడా. అయినా స్వయంసేవకుల దృఢ సంకల్పం చెక్కుచెదరలేదంటే కారణం- మోహన్ జీ ఇచ్చిన స్ఫూర్తి, ఉత్సాహాలే.

**ప్రచారక్ అంటే..** మోహన్ భాగవత్ కుటుంబంతో నాకు ప్రగాఢ అనుబంధం ఉంది. ఆయన తండ్రి దివంగత మధుకర్ రావు భాగవత్‌తో నేను కలసి పనిచేశాను. నా రచన జ్యోతి పుంజ్‌లో ఆయన గురించి రాశాను. న్యాయవాదిగా కూడా ఆయన జాతి నిర్మాణానికి తన శక్తియుక్తులను ధారపోశారు. గుజరాత్‌లో ఆరెస్సెస్‌ను బలోపేతం చేశారు. తన కుమారుడు మోహన్ భాగవత్ భారతదేశ పునరుజ్జీవనానికి అంకితమయ్యేలా స్ఫూర్తినిచ్చారు. మోహన్ జీ 1970లలో ప్రచారక్ అయ్యారు. ఇక్కడ ప్రచారక్ అంటే సంఘ్ ఆదర్శాలను ప్రచారం చేసే కార్యకర్త మాత్రమే కాదు.. భారతదేశ అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేసిన దీక్షాపరుడని అర్థం. గడచిన నూరేళ్లలో వేలాది యువత తమ కుటుంబాలను వదలి ఆరెస్సెస్ ఛత్రం కింద దేశం కోసమే అహరహం శ్రమిస్తూ వచ్చారు.

# భారత్‌తో 'మసాలా డీల్' కోసం ట్రంప్ టారిఫ్ గేమ్స్..

అస్థిరమైనవని, ఆర్థికంగా వినాశకరమైనవని వెల్లడించింది. వీటిని అంగీకరిస్తే కోలుకోలేనివిధంగా నష్టపోవాల్సి ఉంటుందని పేర్కొంది. ముఖ్యంగా ట్రంప్‌నకు బాగా ఇష్టమైన మసాలా డీల్స్ ఏకపక్షంగా ఉంటాయని హెచ్చరించింది. భాగస్వామ్య దేశాలు అమెరికా వస్తువులపై టారిఫ్‌లను తగ్గించేలా చేయడమే కాకుండా వాటికి ఎటువంటి రాయితీలు అందనీయరని చెప్పింది. ఇంత చేసినా భవిష్యత్తులో తిరిగి టారిఫ్‌లు విధించరనే హామీ లేదని జీటీఆర్ఐ వెల్లడించింది. అసలు ఈ డీల్స్ దీర్ఘకాలిక ఆర్థిక ప్రయోజనాల కోసం కాకుండా తాత్కాలిక రాజకీయ లక్ష్యాల కోసమే ఉద్దేశించినవని పేర్కొంది. భారత్ ఒక్కటే కాదు ట్రంప్ నుంచి ఇలాంటి బెదిరింపులు అందుకొన్న దేశాలు డజన్ల సంఖ్యలో ఉన్నాయని చెప్పింది. ఇలాంటి మసాలా డీల్స్‌ను తప్పించుకోవాలంటే అమెరికా వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలు, ఔషధాలు, ఆటోమొబైల్ మార్కెట్లలో మన దేశ ఉత్పత్తులకు ఎంత అవకాశాలు దక్కుతున్నాయో అన్న అంశంపై భారత్ తొలుత స్పష్టత తెచ్చుకోవాలి. ఎందుకంటే టారిఫ్‌ల పెంపు ఇప్పటికే ఎగుమతులు, జీడీపీ అంచనాలపై ప్రభావం చూపించాయి. కచ్చితంగా చర్చలు జరిపే బృందం ప్రస్తుతం ఉన్న టారిఫ్‌లను వెనక్కి తీసుకొనేటట్లు, ఆచరణ సాధ్యమైన పరిష్కారాలు, బలమైన మార్కెట్ అనుమతులు సాధించేందుకు ఒత్తిడి పెంచాల్సి ఉంటుంది. లేకపోతే మనకు అందే ప్రతి రాయితీని ట్రంప్ ఒక్క పోస్టుతో దూరం చేసే ప్రమాదం ఉంది.

**భారత్ విషయంలో ఈయూ ట్రంప్‌ను పట్టించుకోకపోవచ్చు..!**

భారత బృందం 2030 నాటికి ఇరుదేశాల వాణిజ్యాన్ని 500 బిలియన్ డాలర్లకు చేర్చేలా ప్రయత్నాలు చేయాలి. ఈక్రమంలో అమెరికా చేపట్టిన నాన్ టారిఫ్ చర్యలను కూడా పరిష్కరించుకోవాల్సి ఉంటుంది. వీటిల్లో కస్టమ్స్ వాల్యుయేషన్ నిబంధనలు, దిగుమతి లైసెన్స్‌లు, వాణిజ్య సంబంధిత పెట్టుబడుల్లో సమస్యలు వంటివి పరిష్కరించుకోవాలి. ఈ ఒప్పందం భారత్ ఆర్థిక శక్తిసామర్థ్యాలు, లౌక్యానికి చిహ్నంగా ఉంటుంది. ట్రంప్‌నకు పట్టు విడుపులతో ఇతర దేశాలతో ఆటలాడటం సరదా కావచ్చు.. కానీ, వాషింగ్టన్ నుంచి వచ్చే అనూహ్య మార్పులకు ఇబ్బందిపడటం భారత్‌కు సాధ్యం కాదని నిపుణులు అంటున్నారు.

# నేపాల్ నుంచి ఏపీ వాసుల తరలింపు.. వరుసగా రెండోరోజు మంత్రి లోకేశ్ సమీక్ష

ఎప్పటికప్పుడు గమనిస్తూ అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని లోకేశ్ ఆదేశించారు.

ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక విమానం ఇప్పటికే కాఠ్‌మాండూ చేరుకుంది. ఆ విమానం మధ్యాహ్నం 3 గంటలకు విశాఖపట్నం.. ఆ తర్వాత తిరుపతి విమానాశ్రయానికి రానుంది. అందుబాటులో ఉన్న కూటమి ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు ఆయా విమానాశ్రయాలకు వెళ్లి రాష్ట్ర వాసులకు స్వాగతం పలకాలని మంత్రి లోకేశ్ సూచించారు. విశాఖ, తిరుపతి చేరుకున్న యాత్రికులను వారి స్వస్థలాలకు చేర్చే బాధ్యతను కూటమి ఎమ్మెల్యేలకు అప్పగించారు. వాహనాలు, ఇతర సదుపాయాలను సమకూర్చాలని మంత్రి ఆదేశించారు.

# రెగ్యులరైజ్ కాని వాటర్ టాప్ కనెక్షన్లను పన్ను పరిధిలోకి తీసుకురావాలి

## కమీషనర్ కోడూరు వెంకటేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 11)

ఒంగోలు నగరపాలక సంస్థకి రావలసిన పన్ను బకాయిలు గురించి గురువారం సచివాలయ అడ్మిన్ , అమెనిటీస్ సెక్రటరీలకు నగరపాలక సంస్థ కార్యలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఒంగోలు నగరపాలక సంస్థ కమీషనర్ కోడూరు వెంకటేశ్వరరావు మునిసిపల్ ఇంజనీర్ , రెవిన్యూ సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, నగరంలో రెగ్యులరైజ్ కాని వాటర్ టాప్ కనెక్షన్లను పన్ను పరిధిలో తీసుకురావాల్సిందిగా తెలిపారు. అలానే ముఖ్యంగా నగరపాలక సంస్థ లో మెర్జ్ అయినా గ్రామ పంచాయితీలలో ఈ రెగ్యులరైజ్ కానీ వాటర్ టాప్ కనెక్షన్స్ ఎక్కువగా ఉన్నాయి అని వాటి అన్నింటిని కూడా టాక్స్ పరిధిలో తీసుకురావాలి అని కమీషనర్ తెలిపారు. నగరంలో మీటర్స్ ఉన్న టాప్ కనెక్షన్స్, నాన్ మీటర్ వాటర్ టాప్ కనెక్షన్స్‌కు చెందిన బకాయిలు మొత్తం వసూలు చేయవలసిందిగా ఇంజనీరింగ్ సిబ్బంది , అమెనిటీస్ సెక్రటరీలకు ఆదేశాలు ఇచ్చారు. చాలా కాలంగా వసూలు కానీ కొళాయి పన్నులు కి చేసిన టాప్ కనెక్షన్ కి నోటీసులు ఇవ్వవలసిందిగా ఆదేశించారు. నోటీస్ ఇచ్చి రెస్పాండ్ అవని టాప్ కనెక్షన్స్ తొలగించవలసినదిగా ఆదేశాలు ఇచ్చారు. తరువాత ఆస్తి పన్ను బకాయిల వసూళ్లలో ఒంగోలు నగరపాలక సంస్థ వెనకంజ లో ఉంది అని, అందరూ సచివాలయ అడ్మిన్ సెక్రటరీలు కూడా ఆస్తి పన్ను వసూలు గురించి ఫోకస్ చేయవలసిందిగా కమీషనర్ ఆదేశాలు ఇచ్చారు. దీనికోసం ప్రతిఒక్క అడ్మిన్ సెక్రటరీ వాళ్ళ సచివాలయ పరిధిలో గల పెండింగ్ బకాయిల లిస్ట్ తయారు చేసుకొని వాటి ద్వారా ఆస్తి పన్ను వసూలు చేయావలసిందిగా ఆదేశాలు ఇచ్చారు.

అనంతరం ఎంఈ మాట్లాడుతూ, ఈ రోజు సాయంత్రం లోపల ప్రతి సచివాలయ పరిధిలో గల మీటర్ టాప్ కనెక్షన్స్, నాన్ మీటర్ టాప్ కనెక్షన్స్, రెగ్యులరైజ్ కానీ టాప్ కనెక్షన్స్ లిస్ట్ ని ఈ రోజు సాయంత్రం లోపు సబ్మిట్ చేయవలసిందిగా అమెనిటీస్ సెక్రటరీలకు ఆదేశాలు ఇచ్చారు. ప్రతి నెల మీటర్ కనెక్షన్స్ చేసిన పన్ను మొత్తం వసూలు చేయవలసిందిగా ఆదేశాలు ఇచ్చారు. మీటర్ కనెక్షన్ కి మొండి బకాయిలను రేపటి నుంచి డిస్కనెక్ట్ చేయవలసిందిగా ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగరపాలక సంస్థ కమీషనర్ డాక్టర్ కె వెంకటేశ్వరరావుతో పాటు, అసిస్టెంట్ కమీషనర్ రాంభూపాల్‌రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్ ఐసయ్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.






# వీరేపల్లి మోడల్ స్కూల్లో విద్యార్థులకు హెచ్ఐవి ఎయిడ్స్, డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 11)

మండల పరిధిలోని వీరేపల్లి గ్రామంలో మోడల్ స్కూల్ నందు గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ వారి ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ వారి ఆధ్వర్యంలో కాలేజ్ ప్రిన్సిపల్ సహకారంతో హెచ్ఐవి ఎయిడ్స్, క్షయ, సుఖవ్యాధులు, డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ పి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి హెచ్ఐవి ఎయిడ్స్, డ్రగ్స్ పై అవగాహన కలిగి ఉండాలని, ఎవరు ఇలాంటి వ్యాధులుకు గురి కాకుండా ఉండాలని తెలియజేసినారు, లింక్ వర్కర్ వీరమల్లు రవీంద్ర మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ అంటువ్యాధి కాదన్నారు. అంటించుకో వ్యాధి అని హెచ్ ఐ వి, వైరస్ ఒకరి నుండి మరొకరికి నాలుగు మార్గాల ద్వారా వ్యాప్తి చెందుతుంది అని, హెచ్ఐవితో జీవిస్తున్న వారి పట్ల వివక్షత, చిన్న చూపు తగదని వారిని మనలో ఒకరిగా చేసుకోవాలని, వారికి అన్ని విధాలుగా సహాయం సహకారాలు అందించాలన్నారు. హెచ్ఐవి తో జీవిస్తున్న వారికి ప్రభుత్వం వారు ఉచితంగా ఏర్‌టీ మందులు ఉచితంగా పంపిణీ చేస్తామని, ఏర్‌టి మందులు క్రమం తప్పకుండా వాడేవారికి ఎర్‌టి ఫించన్ ప్రభుత్వం వారు ఇవ్వడం జరుగుతుందని తెలియజేసినారు, భారత ప్రభుత్వం హెచ్ఐవి, ఎయిడ్స్ నివారణ, నియంత్రణ చట్టం 2017 ద్వారా హెచ్ఐవి సోకినవారికి కూడా సమాన హక్కులు కల్పిస్తుందని, విద్య, ఉద్యోగ, ఉపాధి, వైద్య సేవలు సమాన హక్కులు కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్, స్టాఫ్, ఏఎన్‌యం విజయకుమారి, హాస్పిటల్ స్టాఫ్, ఆశ వర్కర్స్, విద్యార్థి, విద్యార్థులు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 12.09.25
శుక్రవారం

# ప్రకాశం జిల్లా 39వ కలెక్టర్‌గా పి రాజాబాబు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 11)

ప్రకాశం జిల్లా 39వ కలెక్టర్‌గా పి రాజ బాబు బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆయన 2013 బ్యాచ్ ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు చెందిన ఐఏఎస్ ఆఫీసర్. గతంలో ఆయన ఏపీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శిగా పనిచేశారు. ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సీఈవో, హౌసింగ్ కార్పొరేషన్ ఎండి, కృష్ణా జిల్లా కలెక్టర్, విశాఖ గ్రేటర్ కమిషనర్‌గా వివిధ పదవులు నిర్వర్తించారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

**చెట్లతో పాటుగా జంతువులను కాపాడాలి**
**అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతి లాల్ దండే**
**అటవీశాఖలో విధులు నిర్వహిస్తూ మరణించిన వారి సేవలు**
**వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి**
**విధి నిర్వహణలో మరణించిన అటవీ సిబ్బంది కుటుంబాలకు**
**అటవీ శాఖ అండగా ఉండాలి**
**జిల్లా కలెక్టర్ జె వి వెంకట మురళి**

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, సెప్టెంబర్ 11)

పర్యావరణ పరిరక్షణ, చెట్లు, జంతువులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పై ఉందని అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతి లాల్ దండే పేర్కొన్నారు. గురువారం బాపట్ల మండలం, నగరవనం నందు బాపట్ల యం పి కృష్ణ ప్రసాద్,జిల్లా కలెక్టర్ జెవి వెంకట మురళి, అటవీ శాఖ సలహాదారులు మల్లిఖార్జున లతో కలసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం – అటవీ శాఖ ఆధ్వర్యంలో జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్‌దండే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, చెట్లు, జంతువులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 11న జాతీయ అటవీ అమర






వీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని, అటవీ సంరక్షణలో రాష్ట్రంలో రెడ్ శాండిల్ అటవీ ఉత్పత్తులను రక్షణలో విధులు నిర్వహిస్తూ మరణించిన వారి స్మృతులను స్మరించుకోవడం జరుగుతుందన్నారు. అటవీశాఖలో సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణాలకు కోల్పోవడం తో వారి కుటుంబాలకు అటవీ శాఖ సపోర్టుగాఉండాలన్నారు. కుటుంబ సభ్యులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని చూచించారు. అటవీ శాఖలో పని చేస్తూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారి సేవలను గుర్తు చేసుకుంటూ వారి ఆశయాలకు అనుగుంగా పనిచేయాలన్నారు. అటవీ సంరక్షణ విధి నిర్వహణలో మరణించిన వారిని స్మరించుకోవడం మన అందరి బాధ్యతని వారి కుటుంబాలను అన్ని విధాలుగా (తరువాయి 4లో...)



## అభివృద్ధి పనులు వేగవంతం చేద్దాం

**కార్పొరేటర్లతో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 11)

ఒంగోలు నగరంలో అభివృద్ధి పనులు మరింత వేగవంతం చేద్దామని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు టీడీపీ కార్పొరేటర్లతో అన్నారు. శుక్రవారం ఒంగోలు కౌన్సిల్ సమావేశం జరగనున్న నేపథ్యంలో అందుబాటులో ఉన్న టీడీపీ కార్పొరేటర్లతో పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఒంగోలు నగరంలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు సంబంధించి నిధుల కొరత లేదన్నారు. వివిధ రూపాల్లో నగర పాలక సంస్థకు రానున్న నిధుల గురించి, జరగనున్న కౌన్సిల్ పెట్టవలసిన అంశాలపై కార్పొరేటర్లకు వివరించారు. ట్రంకు రోడ్డు విస్తరణ అంశం కోర్టు పరిధిలో ఉండటంతో ఆ అంశం చర్చకు రాలేదు. ఈ సమావేశంలో ఉడా చైర్మన్ షేక్ రియాజ్, ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివపురం వెంకట్రావు, డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి, టీడీపీ ఒంగోలు నగర అధ్యక్షుడు బండారు మదన్, తదితరులు పాల్గొన్నారు.



## ఫ్లెక్సీలు, ప్లకార్డుల రూపంలో విద్వేషపూరిత వ్యాఖ్యలు, అనుచిత పదజాలంపై కఠిన చర్యలు

**డిజైన్ చేసే వారికి, ప్రజలకు, ప్రింటింగ్ ప్రెస్ వారికి**
**జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ హెచ్చరిక**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 11)

ఇటీవల కాలంలో ప్రకాశం జిల్లాలో ఫ్లెక్సీ పోస్టర్స్, ప్లకార్డుల రూపంలో కొన్ని వివాదాస్పద వ్యాఖ్యలు, సమాజంలో వర్గాల మధ్య విద్వేషాలను రేకెత్తించే విధమైన భాష ప్రయోగం, అసభ్యకర వ్యాఖ్యలు కనిపించడం నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ పలు సూచనలు చేశారు. శాంతిభద్రతలను పరిరక్షించేందుకు, మతసామరస్యాన్ని కాపాడటానికి ఈ విధమైన ప్రవర్తనను నేరంగా పరిగణిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో, ప్రకాశం జిల్లా పోలీస్ శాఖ కిందివిధంగా ఫ్లెక్సీ డిజైన్, ప్రింటింగ్ సంస్థలకు, ప్రజలకు పలు సూచనలు చేసారు. ఫ్లెక్సీలలో కుల, మత, సామాజిక వైషమ్యాలను రెచ్చగొట్టే విధంగా ఎటువంటి (తరువాయి 4లో...)




## రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను ప్రవేటికరణ చేయడాన్ని వైసీపీ వ్యతిరేకిస్తుంది

**జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 11)

రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను ప్రవేటికరణ చేయడాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ వ్యతిరేకిస్తుందని జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో పది మెడికల్ కళాశాలలను పిపిపి పద్ధతిలో చేయడాన్ని ఖండిస్తూ వైసిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మెడికల్ కళాశాలల పై కూటమి (తరువాయి 4లో...)

## సూపర్ 6 సూపర్ హిట్ తో జగన్ రెడ్డికి భయం పట్టుకుంది

**ప్రజలు బుద్ధి చెప్పినా సైకోయిజం మార్చుకోని జగన్**
**యూరియాను బ్లాక్ లో అమ్మేసిన ఘనత వైసీపీది**
**రాజకీయ లబ్ధి కోసమే యూరియాపై అసత్య ప్రచారాలు**
**రాష్ట్ర ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్**



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, సెప్టెంబర్ 11)

సూపర్ 6 – సూపర్ హిట్ సభకు అనంతపురానికి వచ్చిన లక్షలాది ప్రజానీకాన్నిచూసి జగన్మోహన్ రెడ్డికి భయం పట్టుకుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఎద్దేవా చేశారు. అనంతపురం సభ విజయవంతం అవడంతో అసహనానికి గురైన జగన్ రెడ్డి త్వరలోనే వైసీపీని మూసేయడం ఖాయమని విమర్శించారు. ఈ మేరకు గురువారం నాడు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. యూరియా కొరతపై వైసీపీ నాయకులు హడావిడి చేయడం హాస్యాస్పదమని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. జగన్ ఐదేళ్ల పాలనలో ఒక్క అభివృద్ధి పనీ చేయలేదని, ఎవరైనా చేస్తే ఓర్చుకోలేరని తెలిపారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని అక్రమ దోపిడీ చేయడమే జగన్ లక్ష్యమని, ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందించడమే చంద్రబాబు ధ్యేయమని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో వ్యవసాయ రంగాన్ని జగన్ రెడ్డి పూర్తిగా నిర్వీర్యం చేశారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆరోపించారు. యూరియా కొరత లేకపోయినా వైసీపీ నాయకులు అనవసర రాద్ధాంతాలతో రైతుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని దుయ్యబట్టారు. టన్నుల కొద్దీ యూరియాను బ్లాక్ మార్కెట్‌లో అమ్మేసిన చరిత్ర వైకాపా వాళ్లదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణను అడ్డుకునేందుకే వైసీపీ నేతలు తప్పుడు ప్రచారాలు, డ్రామాలకు తెరలేపారని మంత్రి మండిపడ్డారు. ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని పేర్కొన్నారు.

# స్టేట్ గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ గా మువ్వల సుబ్బయ్య



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 11)

పొదిలి వాస్తవ్యులు, స్వర్గీయ మువ్వల శ్రీహరి కుమారుడు మువ్వల సుబ్బయ్య రాష్ట్ర బీజేపీ పార్టీ తరపున రాష్ట్ర గ్రీనరీ, బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పదవికి ఎంపికయ్యారు. ఇన్నాళ్లు పార్టీ అభివృద్ధికి, పటిష్టతకు అచంచలమైన కృషి చేస్తూ ఎన్ని ఒడుదుడుకులు వచ్చినా ఒకే జెండా అదే అజెండాతో ముందుకు సాగిన సుబ్బయ్యకి ఈ పదవి రావడం పై ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు, పార్టీ కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు. ఈ సందర్భంలో మువ్వల సుబ్బయ్యని వారి సోదరులు పొదిలి మానవత చైర్మెన్  మువ్వల పార్థసారథి, వివిధ లాడ్జిల యజమాని రామిరెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఇలాంటి పదవులు మరెన్నో అధిరోహించాలని సందర్భంగా అభిలాషించారు.

# వ్యాధులను సకాలంలో అరికట్టాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 11)

కమిషనర్ వైద్య ఆరోగ్యశాఖ  వారి ఆధ్వర్యంలో జిల్లాలోని అందరు ప్రోగ్రామ్ అధికారులకు జిల్లా వైద్య ,  ఆరోగ్యశాఖ ఛాంబర్ నందు జూమ్ కాంఫరెన్స్  నిర్వహించారు. ఈ సమావేశము నందు కాలానుగుణ వ్యాధులు సికిల్ సెల్ అనీమియా స్వస్థనారి శక్తీ పరివార్ అభియాన్ కార్యక్రములపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భముగా కమిషనర్ మాట్లాడుతూ వర్షకాలంలో దోమకాటువలన వచ్చు వ్యాధులు , నీటి కాలుష్యం వల్ల వ్యాధులను సకాలములో అరికట్టవలెనని ఆదేశించారు. గతంలో మలేరియా, డెంగ్యూ, చికిన్ గున్యా వ్యాధులు సంక్రమించిన గ్రామాలను గుర్తించి చుట్టుపక్కల గ్రామాలలో గృహసందర్శనములు నిర్వహించి జ్వరముతో బాధపడుచున్నవారిని వెంటనే గుర్తించి తగు చికిత్స సకాలంలో అందించాలని ఆదేశించారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడేగా సమర్ధవంతముగా నిర్వహించవలెనని ఆదేశించారు. అన్ని లైన్ డిపార్ట్మెంట్ వారి సహాయ,సహకారములతో అవగాహన శిబిరములను నిర్వహించి ప్రజలకు దోమకాటు కలుషిత నీరు వలన సంభవించు వ్యాధులు రాకుండా పాటించవలసిన నియముల గురించి తెలియజేయాలని సికిల్ సెల్ అనీమియాతో బాధపడుచున్నవారిని గుర్తించి వారికీ వెంటనే వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయవలసినదిగా ఆదేశించారు. సెప్టెంబర్ నెల 17 వ తేదీ ప్రారంభమగు స్వస్థనారి శక్తీ పరివార్ అభియాన్ కార్యక్రముపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రములో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు ప్రోగ్రాం అధికారులను ఉదేశించి మాట్లాడుతూ జిల్లాలో సక్రముముగా గృహ సందర్శనములు నిర్వహించాలని, దోమకాటువలన కానీ అతిసార వలన కానీ మరణములు సంభవించకుండా వైద్య సిబ్బంది అందరు వారికీ నిర్దేశించిన గ్రామమంలో నివాసం ఉండి వైద్యసేవలు అందించాలన్నారు. సకాలంలో రోజువారీ నివేదికలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయమునకు పంపించాలని ఆదేశించారు. ఈ కార్యక్రములో జిల్లా ప్రోగ్రామ్ అధికారులు  స్టేట్ జాయింట్ డైరక్టర్ డాక్టర్ సునీల్ నాయక్, వారి సిబ్బంది పాల్గొన్నారు



# పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత











ఆదుకోవాల్సిన బాధ్యత అటవీ శాఖ పై ఉందన్నారు. అటవీ సంరక్షణ లో బాధ్యతగా పనిచేయాలని చూచించారు. పర్యావరణంలో ప్రతి మొక్కకు ప్రాధాన్యత ఉందన్నారు. అటవీ భూములు ప్రాధాన్యతను గుర్తించి రక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ 35 సంవత్సరాల పాటు అటవీ శాఖలో యూనిఫారం ధరించి ఐపిఎస్ గా పనిచేసిన సమయంలో తెలంగాణాలో నామిత్రుడు నకల్స్ చేతిలో  మరణించడం నా కళ్లారా చూడడం జరిగింది. పర్యావరణ పరిరక్షణ లో పని చేస్తూ చాలా మంది మరణించడం చాలా బాధాకరమైన విషయమని, వారి సేవలను వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని, వారి కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాల్సిన బాధ్యత మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొందరు అజ్ఞానముతో గ్రామాలలో చెట్లను నరికివేయడం తో పర్యావరణానికి అనికలిగిస్తున్నారని దాని ఫలితంగా వాతావరణం లో అనేక మార్పులు రావడం జరుగుతుందన్నారు. ఉదాహరణకు గత సంవత్సరం విజయవాడలో 100 సంవత్సరాల రికార్డు అధికమించి వరదలు రావడంజరిగిందని తెలిపారు. అంతే కాకుండా కరువు కాటకాలు, మైనాడులో కొండ చరియలు విరిగిపడమ జరిగిందని, అనేక నగరాలలో తీవ్రమైన వరదలు ప్రభావంతో నష్టం కలుగుతుందన్నారు. చెట్లను, జంతువులను కాపాడి రాబోయే తరాలకు అనుకూలమైన వాతావరణాన్ని తమ పిల్లలకి అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ జీవన విధానంలో  అడవులను కాపాడటం ఒక భాగం చేసుకోవాలన్నారు.విధి నిర్వహణలో మరణించిన కుటుంబాలకు అటవీ శాఖ అండగా ఉందన్న ధైర్యాన్ని కలిగించడం ఈ కార్యక్రమము ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అటవీశాఖలో విధులు నిర్వహిస్తూ మరణించిన 8 కుటుంబాలకు చెందిన సభ్యులను ఈ సందర్భంగా సన్మానించారు. అంతకు ముందు నగరవనం నందు జాతీయ అటవీ అమరవీరుల గుర్తుగా ఏర్పాటు చేసిన స్తూపమును అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జిల్లా కలెక్టర్, అటవీ శాఖ అధికారులు కలసి ప్రారంభించి అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు పివి చలపతి, రాహుల్ పాంటే, శాంతిప్రియ పాంటే, శరవణన్, ఐకెవి రాజు, చైతన్య కుమార్‌రెడ్డి, ఎస్పీ తుషార్ డూడి, కె వినోద్ కుమార్, అటవీశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లెక్సీలు, ప్లకార్డుల రూపంలో విద్వేషపూరిత వ్యాఖ్యలు, అనుచిత పదజాలంపై కఠిన చర్యలు

విషయాలు ఉండరాదు. ఫ్లెక్సీ పోస్టర్లలో ఎటువంటి వర్గ విద్వేషాలను ప్రోత్సహించే పదాలు, వ్యాఖ్యలు ఉండరాదు. వ్యక్తిగత దూషణలు, అసభ్య పదజాలం, ఇతరుల గౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలు ఫ్లెక్సీలలో వాడితే అది నేరంగా పరిగణించబడుతుంది. అలాంటి ఫ్లెక్సీలకు బాధ్యత వహించిన వ్యక్తిపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయడం జరుగుతుంది. ఈ నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. విచక్షణ లేకుండా ఎటువంటి ఫ్లెక్సీ అయినా ముద్రించడం ద్వారా, ప్రజా శాంతి భద్రతలకు, వివాదాస్పద విషయాలకు మద్దతుగా నిలబడే డిజైనర్లు, ప్రింటింగ్ సంస్థలు కూడా చట్టపరంగా బాధ్యత వహించాల్సి ఉంటుంది. వారు నేరంతో సహకరించిన వారిగా పరిగణించబడి, సంబంధిత చట్ట సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి వారి దుకాణాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో శాంతియుత వాతావరణాన్ని భంగం చేయాలనే ఉద్దేశంతో ఫ్లెక్సీలు రూపొందించి, మత విశ్వాసాలను కించపరిచేలా ఉండే పదజాలం వినియోగించడం లేదా రాజకీయ ప్రత్యర్థులపై వ్యక్తిగత దూషణలకు మార్గం వేయడం సరైనది కాదు.  ఇలా ప్రవర్తించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఫ్లెక్సీ రూపకల్పన చేసే ప్రతి డిజైనర్, ముద్రణ సంస్థ తమ బాధ్యతను గుర్తుంచుకోవాలి. కస్టమర్ అడిగినదాన్ని ప్రింట్ చేయకూడదు. ప్రతి పదం, ప్రతి వాక్యం పర్యవసానాలను కలిగి ఉంటుంది. సామాజిక చైతన్యం కలిగి ఉండే అంశాలను మాత్రమే ప్రచారం చేయాలి కానీ, ఇతరులను ఉద్దేశపూర్వకంగా నిందించే విధంగా ఉండకూడదన్నారు. అలాగే, యువత, రాజకీయ కార్యకర్తలు, సంఘ సంస్థలు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకోవాలి. తమ అభిప్రాయాలను వ్యక్తీకరించేటప్పుడు శాంతియుత మార్గాలు ఎంచుకోవాలి. ఇదే సమయంలో సోషల్ మీడియాలో కూడా ఇలాంటి ఫ్లెక్సీలను షేర్ చేయడం, వాటిని ప్రోత్సహించడం వంటి చర్యలు కూడా నేరాలలోకి వస్తాయని గుర్తించాలి. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరించాలి. శాంతియుత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరి సహకారం అత్యవసరం. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.




# రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను ప్రవేటికరణ చేయుడాన్ని వైసీపీ వ్యతిరేకిస్తుంది




ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై ఆయన మండిపడ్డారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించలనే సంకల్పంతో గత వైసిపి ప్రభుత్వంలో మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేస్తే ప్రస్తుత ప్రభుత్వం వాటిని పూర్తి చేయకుండా వాటిని ప్రవేటికరణను చేయడం ఏమిటని ప్రశ్నించారు. పేద ప్రజలకు అండగా వుండే ఆరోగ్య శ్రీ పథకాన్ని ఇన్సూరెన్స్ కంపెనీకి ఇవ్వడాన్ని తప్పుబట్టారు. పశ్చిమ ప్రకాశంలో మార్కాపురం నందు మెడికల్ కళాశాల ప్రవేటికరణ చేయకుండా ప్రభత్వ మెడికల్ కళాశాలగానే ఉంచాలని మార్కాపురం నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు నియోజకవర్గ సమన్వయకర్త  చుండూరి రవిబాబు, పార్టీ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, కార్యదర్శి రమణారెడ్డి, వెంకటేశ్వరరావు, క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# 15న రాష్ట్ర లేబర్ కమీషనర్ ఆఫీస్ ముట్టడి

## విజయవాడలో జరిగే ధర్నాలో కార్మికులు భారీసంఖ్యలో పాల్గొనాలి

## సీఐటీయూ-భవననిర్మాణ కార్మికుల సంఘాల పిలుపు

## సంక్షేమ బోర్డు అమలు చేసేవరకు పోరాటం ఆగదు

## భవననిర్మాణ కార్మిక సంఘం నాయకులు





**(షణ్ముఖ వెలుగు, కంభం, సెప్టెంబర్ 11)** తెలుగుదేశం పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పధాలు అమలు చెయ్యాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 15వ తేదీన రాష్ట్ర లేబర్ కమీషనర్ కార్యాలయం ముట్టడించాలని ఎపి బిల్డింగ్ ,అధర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపునిస్తున్నది. లేబర్ కమీషనర్ ఆఫీసు కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో అన్ని జిల్లాల నుండి హాజరు కావాలని కోరుతున్నామన్నారు. రాష్ట్రంలో 25 లక్షలకు పైగా భవన నిర్మాణ కార్మికులకు నిర్మాణ రంగంలో ఉపాధి పొందుతూ 18 లక్షలకు పైగా రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డులో తమ పేర్లు, నమోదు చేసుకున్నారు. అనేక రాష్ట్రాల్లో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలవుతున్నాయి. మన రాష్ట్రంలో కూడా ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు నుంచి వివిధ సంక్షేమ పథకాలు బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా అమలయ్యాయి. రాష్ట్రం విడిపోయిన తరువాత కూడా అనేక సం?ల పాటు సంక్షేమ పథకాలు, అమలుజరిపారు. వైఎస్సాఆర్సిపి అధికారంలో ఉండగా రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా అమలౌతున్న సంక్షేమ పథకాలను ఆపివేస్తూ మెమో 1214 జారీ చేసింది. రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డులో వేల కోట్ల రూపాయలు కార్మిక సంక్షేమ నిధులు ఉన్న వైసిపి తీసుకున్న నిర్ణయం ఫలితంగా సంక్షేమ పథకాలు ఆగిపోయాయి. దేశంలోని అన్ని ఇతర రాష్ట్రాల్లో అమలౌతున్న సంక్షేమ పథకాలకు అదనంగా ఈ కాలంలో అనేక కొత్త సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారు. ఉదాహరణకు కర్ణాటక రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని చదువుకునే పిల్లలకు స్కాలర్ షిప్లు అమలుచేస్తున్నారు. తమిళనాడు రాష్ట్రంలో 2025 వ సంవత్సరం జూలై నుండి ప్రమాదవశాత్తు చనిపోయిన భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకి 10లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లిస్తున్నారు. హర్యానా రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని మహిళలకు ఆర్ధిక స్వావలంభన సాధించే దిశగా కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్నారు. దేశంలోని చాలా రాష్ట్రాల బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డుల్లో మన రాష్ట్రం కన్నా తక్కువే నిధులు ఉన్నా సంక్షేమ పథకాలు అమలు ఆగలేదు. మన రాష్ట్రంలో బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అనేక రూపాల్లో ఆందోళన పోరాటాలు నిర్వహించాము. గత వైసిపి ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు పునరుద్ధరణ చేయలేదు. పోరాటాలు జరుగుతున్న సమయంలో అప్పటి ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ భవన నిర్మాణ కార్మికులకు వైసిపి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని, మేము అధికారంలోకి వస్తే వెల్ఫేర్ బోర్డుని పునరుద్ధరిస్తామని తమ ఎన్నికల న్యూనిఫెస్టోలో పొందుపర్చి అనేక ఎన్నికల సభల్లో తమ పార్టీకి ఓట్లు వేయమని తమ పార్టీ అధికారంలోకి వస్తే వెల్ఫేర్ బోర్డు పునరుద్ధరిస్తామని హామి ఇచ్చారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరంన్నర కాలం పూర్తి అయిన నేటికి వెల్ఫేర్ బోర్డు పునరుద్ధరిస్తామన్న హామీ అమలుకు నోచుకోలేదు. ఈ కాలంలో అనేక పర్యాయాలు రాష్ట్ర కార్మిక శాఖామంత్రిని, రాష్ట్ర ఉపముఖ్యమంత్రిని, ఇతర ప్రభుత్వ పెద్దలను కలిసినా వెల్ఫేర్ బోర్డు పునరుద్ధరణకు తగిన చర్యలు చేపట్టలేదు. వెల్ఫేర్ బోర్డు పునరుద్ధరణ చేయటం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఒక్క రూపాయి కూడా భారం కాదు. వెల్ఫేర్ బోర్డులోనే వేల కోట్ల రూపాయలు నిధులు ఉన్నాయి. ప్రభుత్వం చేయవల్సిందల్లా వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలను అమలు చేయాలన్న నిర్ణయం చేస్తే చాలు. వేలాది మంది భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలౌతాయి. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తమ ఎన్నికల హామీని అమలు చేయాలని, ఒక్క రూపాయి కూడా ఆర్ధిక భారం లేని సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 15 వ తేదీన రాష్ట్ర లేబర్ కమీషనర్ ఆఫీసు ముట్టడి కార్యక్రమంలో వేలాదిగా భవన నిర్మాణ కార్మికులు పాల్గొనాలని ఏపి బిల్డింగ్ ,అధర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ కార్మికులకు విజ్ఞప్తి చేస్తుందన్నారు. పోరాడితే తప్ప ఈ ప్రభుత్వం కార్మిక సంక్షేమ బోర్డుని పునరుద్ధరించదు. మీన మేషాలు లెక్కించకుండా సంక్షేమ పథకాల సాధనకై జరిగే పోరాటంలో పాల్గొనాలని కార్మికులను కోరుతున్నామని భవననిర్మాణ కార్మికసంఘం నాయకులు పిలుపునిచ్చారు.

---

# డిగ్రీ ఫలితాలలో శ్రీ హర్షిణి విద్యార్థుల ప్రభంజనం




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 11)** మే నెలలో ఆంధ్ర కేసరి యూనివర్సిటీ పరిధిలో జరిగిన డిగ్రీ రెండవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలు విడుదలయ్యాయి ఈ ఫలితాలలో శ్రీహర్షిణి డిగ్రీ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ పరిధిలోఉత్తమ ఫలితాలు సాధించారు. బీఎస్సీ(మ్యాథ్స్) విభాగంలో మూలే. మందిరా రెడ్డి 9.13/10 తో కళాశాల ప్రథమ స్థానాన్ని, కావలి స్నేహిత 8.13/10 తో ద్వితీయ స్థానాన్ని, ధర్నాసి అఖిల 8.07/10 తో మూడవ స్థానాన్ని సాధించారు. బీసీఏ విభాగంలో జె.సమీనా 9.07/10 తో మొదటి స్థానాన్ని, టి.లక్ష్మి 8.99/10 తో ద్వితీయ స్థానాన్ని, ఎస్.శ్రీలక్ష్మి 8.84/10 తో తృతీయ స్థానాన్ని సాధించారు..బీకాం విభాగంలో దేవరంపాటి దివ్య 8.99/10 తో ప్రథమ స్థానాన్ని, దాసరి వైష్ణవి 8.71/10 తో ద్వితీయ స్థానాన్ని, తూము కృష్ణ కాంతి 8.64/10 తృతీయ స్థానాన్ని సాధించారు. బీఎస్సీ( కంప్యూటర్స్) విభాగంలో శ్రీమంతుల లక్ష్మీ హర్షిత 8.98/10 తో ప్రథమ స్థానాన్ని, జి.పవన్ కుమార్ 8.96/10 ద్వితీయ స్థానాన్ని ,డి ఉదయ్ కౌశిక్ ,8.83/10 తో తృతీయ స్థానాన్ని సాధించారు, బీఎస్సీ జువాలజీ విభాగంలో పులిచెర్ల శ్రీలక్ష్మి 8.81/10 తో ప్రథమ స్థానాన్ని ,వేల్పుల విశాలాక్షి 8.77/10 తో ద్వితీయ ,స్థానాన్ని షేక్ తాసీన్ ఫాతిమా 8.64/10 తృతీయ స్థానాన్ని సాధించారు. బీఎస్సీ కెమిస్ట్రీ విభాగంలో గుడిసెల లేఖన 8.73/10, జి.నిత్య 8.20/10 తో ద్వితీయ స్థానాన్ని ,ఆంద్రా వెంకట జ్యోతి. 7.96/10 తో తృతీయ స్థానాన్ని సాధించారు. బీఎస్సీ బాటనీ విభాగంలోఎం.కృప 8.41/10 తో మొదటి స్థానాన్ని, ఆర్లక్ష్మీ గంగోత్రి 8.17/10 తో ద్వితీయ స్థానాన్ని, సింగంశెట్టి నందిని 7.94/10 తో తృతీయ స్థానాన్ని సాధించారు. బీఎస్సీ( ఆక్వా కల్చర్) విభాగంలో కోడూరి లావణ్య 8.45/10 తో ప్రథమ స్థానాన్ని, నక్క నాగమణి 8.40/10 తో ద్వితీయ స్థానాన్ని , కె.చరిత శ్రీ 8.18/10. తో తృతీయ స్థానాన్ని సాధించారు. బీఏ విభాగంలో బి.అభిషేక్ 8.56/10. తో మొదటి స్థానాన్ని, టి. చంద్రశేఖర్ 8.47/10 తో ద్వితీయ స్థానాన్ని, కె.ఇందు 8.43/10. తృతీయ స్థానాన్ని సాధించారు. బీబీఏ విభాగంలో ఎర్రగుంట్ల స్పందన 7.85/10 తో మొదటి స్థానాన్ని, శ్రీకాంత్ నాగ జాహ్నవి 7.66/10 తో ద్వితీయ స్థానాన్ని కొండవీటి వెంకటలక్ష్మి 7.39/10 తో తృతీయ స్థానాన్ని సాధించారు. బీఎస్సీ(ఫిజిక్స్) విభాగంలో ఆర్.కుసుమ 7.27/10 సాధించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్ గారు మాట్లాడుతూ అత్యధిక జీపీఏ సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ప్రతి సంవత్సరం కళాశాల ప్రారంభించిన నాటి నుండి డిగ్రీతోపాటు విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలకు కావలసిన కోచింగ్ ను కూడా ఉచితంగా అందించటం జరుగుతుంది అని తెలిపారు. ఈ సంవత్సరము నుండి ఇంజనీరింగ్ , ఎంసీఏ, ఎంబీఏ మహిళా క్యాంపస్ ను కూడా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గోరంట్ల కవిత గారు, కళాశాల ప్రిన్సిపాల్ దాది ఆంజనేయులు గారు, క్యాంపస్ ఇన్చార్జులు స్వర్ణ ప్రతాప్, నాదెండ్ల గిరీష్, శంకర్ , ఇతర అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

---

# ఉలవపాడు గ్రంథాలయం తనిఖీ చేసిన గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శివారెడ్డి






**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 11)** మండల కేంద్రమైన శాఖా గ్రంథాలయాన్ని గురువారం ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శివారెడ్డి 2024 -25 సంవత్సరానికి సంబంధించి వార్షిక తనిఖీ చేసినారు. అందులో భాగంగా పాలనా సంబంధమైన రికార్డులు అన్నీ క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం గ్రంథాలయ అభివృద్ధిలో భాగంగా చేసే ప్రతి కార్యక్రమాన్ని తప్పనిసరిగా చేయాలన్నారు. గ్రంథాలయ సెస్ కూడా సకాలంలో వసూలు అయ్యేలా సంబంధించిన అధికారులను పదే పదే కలవాలని సూచనలు జారీ చేస్తూ చివరిగా గ్రంథాలయ పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రంథ పాలకుడు డి కోటేశ్వరరావు సూచించారు.

# డిగ్రీ ఫలితాల్లో శ్రీ వివేక డిగ్రీ కాలేజీ విద్యార్థుల విజయభేరి




**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 11)** గురువారం ప్రకటించిన ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం డిగ్రీ మొదటి సంవత్సరము రెండవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో కందుకూరు శ్రీ వివేకా డిగ్రీ కళాశాల విద్యార్థినీ,విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. బి.సి.ఎ విభాగంలో ప్రథమ స్థానం టి.విక్టరీ 92% ద్వితీయ స్థానం వై.సుదీక్ష 90% తృతీయ స్థానం జి.ఎఫ్సిబా 85% ,బీకాం విభాగమునందు ప్రథమ స్థానం సాధించిన విద్యార్థి వి.వి.ఎస్ మహిత 91% ,ద్వితీయ స్థానం డి. మహాగంగ 82%, తృతీయ స్థానం జి.పూజిత 79% బీ.ఎస్సీ విభాగంలో పి.విరీష ప్రథమ స్థానం 90% ద్వితీయస్తానం.ఎం యమున 87% ,తృతీయ స్థానం కే.హారిక 85% సాధించారు.ఇంతటి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, కృషి చేసిన ఉపాధ్యాయులను సందర్భంగా బిఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి బాల భాస్కరరావు, బి నరేంద్రబాబులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు, అకాడమిక్ ఇన్చార్జి డి శ్రీనివాసులు, తదితర అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## టీం గణేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 11)

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఒంగోలులోని రాజా పానగల రోడ్డు నాలుగో లైన్ నందు ఏర్పాటుచేసిన వినాయక చవితి ఉత్సవాలలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు పాల్గొన్నారు, టీం గణేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల పాల్గొని గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు కార్యక్రమానికి విచ్చేసిన దామచర్లకు గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు తూము రాజేష్ మిత్ర బృందం ఆధ్వర్యంలో స్వాగతం పలికారు, అనంతరం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని దామచర్ల జనార్దన్ రావు ప్రారంభించారు, కార్యక్రమంలో ఓడా చైర్మన్ షేక్ రియాజ్, మంత్రి శ్రీనివాసరావు, రాచర్ల వెంకట్రావు, టిడిపి నగర పార్టీ అధ్యక్షులు బండారు మదన్, కొఠారి నాగేశ్వరరావు, పప్పు శ్రీనివాసరావు, తూము సుబ్బారావు, సింగరాజు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో పురుగుమందుల షాపులను తనిఖీ



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 11)

మార్కాపురం పట్టణంలోని సుధా ఏజెన్సీ షాపును గురువారం ఏడిఏ బాలాజీ నాయక్ సిబ్బందితో కలిసి అకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో పురుగు మందు షాపులను పరిశీలించి అక్కడున్న రిజిస్టర్లు, బిల్లు బుక్కులను పరిశీలించారు. మూడు పురుగుమందులను తీసుకొని ల్యాబ్ కి పంపించడం జరిగింది. ఏమైనా నకిలీ మందులు గాని అమ్మితే తక్షణమే కఠినమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ తనిఖీలు ఏ డి ఏ బాలాజీ నాయక్‌తో పాటు టెక్నికల్ ఏవో ప్రసన్న రంగాలక్ష్మి, మార్కాపురం మండల వ్యవసాయ అధికారిణి కె బుజ్జిబాయి, తర్లుపాడు మండల వ్యవసాయ అధికారిణి జోష్ణ దేవి పాల్గొన్నారు.

## మండ్రు రమేష్‌బాబుకు అవార్డు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, సెప్టంబర్ 11)

కనిగిరి డిపో నందు జరిగిన ఓ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణా శాఖ కమిషనర్, ఏపీఎస్‌ఆర్టీసీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సి హెచ్ ద్వారకా తిరుమలరావు, ఏపీఎస్‌ఆర్టీసీ నెల్లూరు జోన్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి (కండక్టర్) అవార్డును గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మండ్రు రమేష్ బాబు అందుకున్నారు.


# పేదరికం లేని సమాజ నిర్మాణమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

### మీకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా అందుబాటులో నేనుంటాను

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

### రూ.25 లక్షల నిధులతో నూతన సిసి రోడ్ల శంకుస్థాపన కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 11)







రాష్ట్రంలో పేదరికం లేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పరిపాలన కొనసాగిస్తున్నారని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఉలవపాడు మండలం, కరేడు పంచాయతీ పరిధిలోని బట్టి సోమయ్యపాలెం, అలగాయపాలెం గ్రామాలలో, గురువారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ. 25 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్ల పనులకు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కరేడు పంచాయతీ అభివృద్ధి చేయటం తన వంతు బాధ్యతగా నిర్వహిస్తానని, కరేడు పంచాయతీ ప్రజలు తనను మంచి మెజార్టీతో ఆశీర్వదించాలని వారి రుణం ఎప్పటికీ మర్చిపోలేనని ఎమ్మెల్యే తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా పని చేసిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నం చేసినప్పటికీ ఇప్పుడు అనుభవజ్ఞులైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అభివృద్ధి , సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. గత సంవత్సరం మన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నిధులతో సి.సి రోడ్డు నిర్మించామని, రాష్ట్రంలో గత సార్వత్రిక ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని ముఖ్యంగా మహిళలకు దీపం పథకం ద్వారా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ లు ఉచితంగా అందిస్తున్నామని, తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది చదువుకునేందుకు నిధులను విడుదల చేసామని, ఆగస్టు 15వ తేదీన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించామని తెలిపారు. రాష్ట్ర యువ నాయకులు మంత్రి నారా లోకేష్ , రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేస్తున్నారని, దేశంలోని ఐటీ కంపెనీలను ఆంధ్ర రాష్ట్రం వైపు తీసుకొచ్చి రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పెన్షన్లను 1000 పెంచడానికి 5 సంవత్సరాల కాలం పట్టిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం వృద్ధులకు 4000 రూపాయలు వికలాంగులకు 6000 రూపాయలు శాశ్వతంగా వైకల్యం కలిగిన వారికి 15 వేల రూపాయలను అందిస్తున్నారని తెలిపారు... గతంలో భర్త పెన్షన్ తీసుకుంటూ చనిపోయిన తర్వాత నెల రోజుల్లో తిరిగి పెన్షన్ అందిస్తున్న ఘనత నారా చంద్రబాబు నాయుడుదేనన్నారు. ముందుగా స్థానిక దేవాలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ప్రజలతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి గ్రామస్తులు, మహిళలు, పార్టీ నాయకులు ,కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, కరేడు గ్రామ పార్టీ అధ్యక్షుడు నేలటూరి ఆదాం, పార్టీ నాయకులు పోలుబోయిన శ్రీనివాసులు, మెట్ల శ్రీనివాసులు రెడ్డి, రాంబాబు, కోటంగారి బాలమురళి, జెట్టి సుబ్బరామిరెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గుమ్మడి శీను, పెల్లేటి వెంకటరామిరెడ్డి, ద్వారం తిరుమలరెడ్డి, వాయల శ్రీను, జాలమ్మ, పోలిశెట్టి పెనుగొండయ్య, కత్తి శివ, చిట్ట శివకుమారి, రమణ, మల్లవరపు వెంకటరావు, తేజ, అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు మండల ముఖ్య నేతలు మహిళలు, పాల్గొన్నారు.

# కీచక గురువు కొమ్ము కాస్తున్న సింగరాయకొండ ఎస్ఐను పోక్సో కేసు విచారణ నుంచి తప్పించాలి

### దళిత నేత నీలం నాగేంద్రరావు డిమాండ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 11)



పోక్సో కేసులో విద్యార్థినులను లైంగికంగా వేధించిన కీచక గురువు పిల్లి హజరత్తయ్య కొమ్ము కాస్తున్న ఎస్ఐ మహేంద్రను విచారణ నుంచి తప్పించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. నాగేంద్ర గురువారం ఒంగోలులోని తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్ఐ మహేంద్ర కీచక గురువు హజరత్తయ్య తాలూకా లాయర్ లాగా పనిచేస్తున్నాడన్నారు. తమతో బలవంతంగా హజరత్తయ్యకు వ్యతిరేకంగా స్టేట్మెంట్ రాయించారని బాధితులు చెప్తున్నారని, మీ మీదే కేసు పెట్టాలని డిప్యూటీ ఈఓ చంద్రమౌళీశ్వర్ ను ఎస్సై బెదిరించడాన్ని నాగేంద్ర తప్పు పట్టారు. హజరత్తయ్య ఒక విద్యార్థినిని లైంగికంగా వేధించారని మొదట అందరూ భావించారన్నారు. త్రీ మెన్ కమిటీ విచారణలో ఐదుగురు విద్యార్థులను వేధించినట్లు నిర్ధారణ అయిందన్నారు. 5 మంది విద్యార్థినులను వేధించిన హజరత్తయ్యపై ఫిర్యాదు ఇచ్చేందుకు ఆగస్టు 19న పోలీస్ స్టేషన్కు వెళ్లిన డిప్యూటీ ఈఓ చంద్రమౌళీశ్వర్ నుండి ఎస్సై మహేంద్ర కనీసం కంప్లైంట్ కూడా తీసుకోలేదన్నారు. బాధితుల పేర్లు వెల్లడించరాదని పోక్సో యాక్టు చెప్తున్నప్పటికీ, కీచక గురువుపై ఫిర్యాదు చేసిన విద్యార్థినుల పేర్లు తెలుసుకునేందుకు ఎస్సై అత్యుత్సాహం చూపాడన్నారు. డిప్యూటీ ఈఓను బాధితుల పేర్లు రాయాలని ఒత్తిడి చేశారన్నారు. సెప్టెంబర్ 9వ తేదీ రెండోసారి స్టేషన్కు వెళ్లిన డిప్యూటీ ఈఓ చంద్రమౌళీశ్వర్ ద్వారా కంప్లైంట్ లో బాధితుల పేర్లు రాయించి, బాధితుల పేర్లను నిందితుడు హజరత్తయ్యకు చేరవేశాడన్నారు. బాధితుల పేర్లు వెల్లడి చేయకూడదనే నిబంధనను ఎస్సై పాటించలేదన్నారు. జూలై 11న హజరత్తయ్యను కొట్టిన బాధితులు పోలీస్ స్టేషన్లో పోక్సో కేసు పెట్టకుండా రాజీ చేసిన టీచర్లు కూడా ఈ కేసులో నిందితులే అన్నారు. ఫోక్సో యాక్ట్ ప్రకారం విద్యార్థిని లైంగిక వేధింపులకు గురైన విషయాన్ని దాచి పెట్టడం, రాజీ పడటం నేరమన్నారు. ఈ కేసులో ఇప్పటికి హజరత్తయ్య ఒక్కడే నిందితుడని, హజరత్తయ్యకు అనుకూలంగా లైంగిక వేదింపుల ఘటనను మాఫీ చేసేందుకు ప్రయత్నించిన ప్రతి ఒక్కరినీ కేసులో నిందితులుగా చేరుస్తామని నాగేంద్ర హెచ్చరించారు. జూలై 6 నుండి ఈరోజు వరకు ఫోక్సో కేసులో రోజువారి ప్రగతిని పరిశీలిస్తే, ఎస్ఐ, మరికొందరు ప్రభుత్వ ప్రైవేటు వ్యక్తులు హజరత్తయ్యకు సహకరించినట్లు స్పష్టంగా కనిపిస్తున్నదన్నారు. హైకోర్టులో తన సంస్థ ద్వారా బాధిత విద్యార్థినులకు అండగా న్యాయపోరాటం చేస్తామన్నారు. హజరత్తయ్య సస్పెన్షన్ కు, పోక్సో కేసు నమోదుకు కారణమైన బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పొటికలపూడి జయరాం మాట్లాడుతూ, ఎస్సై మహేంద్ర యాక్ట్ కు విరుద్ధంగా వ్యవహరించాడన్నారు. బాధిత విద్యార్థినులను పోలీస్ అధికారులు యూనిఫాంలో విచారించకూడదనే ప్రాథమిక నియమం పాటించలేదన్నారు. ఎస్సై మైండ్లో హజరత్తయ్య మాత్రమే ఉన్నాడన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం లైంగిక వేధింపుల ఘటనలో రాజీ అనేది ఇద్దరు వ్యక్తుల ప్రవేటు పంచాయతీ కాదన్నారు. తాను హజరత్తయ్య వలన బాధితులైన విద్యార్థినుల పక్షాన మాత్రమే కాకుండా, ఇంకొంతమంది విద్యార్థినులు హజరత్తయ్య వల్ల బాధితులు కాకూడదని పోరాటం చేస్తున్నానన్నారు. న్యాయ వ్యవస్థ మీద తనకు విశ్వాసం ఉందని, హజరత్తయ్య కేసులో ఏదీ ఆగదని, ఎవరూ దేన్నీ ఆపలేరన్నారు. కలెక్టర్ ఆదేశాల మీద ఎస్ఐ మహేంద్రకు గౌరవం లేదన్నారు. ముగ్గురు గజిటెడ్ అధికారుల విచారణలో బాధితులు ఇచ్చిన స్టేట్మెంట్లు, ఎస్సై విచారణలో మారితే అందుకు బాధ్యత ఎస్సై మహేంద్రదే అన్నారు. ఎస్సై మహేంద్ర నిర్లక్ష్యానికి సంబంధించి తమ వద్ద ఉన్న సాక్ష్యాలతో హైకోర్టులో దావా వేస్తామన్నారు. ఈ సమావేశంలో మాల మహానాడు అధ్యక్షుడు దారా అంజయ్య, కాకుమాను రవి, పత్రా బంగారం, తదితరులు పాల్గొన్నారు.

# జులై 4న జరిగిన గ్రామ సభలో చేసిన తీర్మానాన్ని అమలు చేయాలి

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 11)

ఇండోసోల్ కు మా భూములు ఇవ్వం- మా గ్రామాన్ని ఖాళీ చేయం అని కరేడు ఉప్పరపాలెం గ్రామ దళితులు గురువారం కందుకూరు సబ్ కలెక్టర్ హిమ వంశీకి వినతి పత్రం సమర్పించారు. దళిత కాలనీవాసులు, మహిళలు ఈ సందర్భంగా తమ గోడును సబ్ కలెక్టర్ కి తెలిపారు. మార్చి 25, 2025న జీవో నంబర్ 43 ద్వారా మా కరేడు పంచాయితీలో 8348 ఎకరాల భూములను, జూన్ 21, 2025 న ఉప్పరపాలెం దళిత కాలనీ, రామకృష్ణాపురం పొట్టేనుగుంట గిరిజన సంఘాలను ఖాళీ చేయాలని నోటిఫికేషన్ ఇచ్చారు. దీనిని మేమంతా వ్యతిరేఖిస్తున్నాము. "మా భూములు మా ఇళ్ళు ఇండోసోల్ కి ఇవ్వము" అని జూల్ 4, 2025 న జరిగిన గ్రామ సభలో ఏకగ్రీవ తీర్మానం చేసింది. దీనికి వ్యతిరేఖంగా కరేడు పంచాయితీ కార్యదర్శి తమ సచివాలయ సిబ్బందితో మా మూడు గ్రామాలు వచ్చి ఇంటింటి సర్వే చేయడం, ఇంటి కొలతలు అకౌంట్ నంబర్ వివరాలతో పాటు సంతకాలు కూడా తీసుకోవడం చేస్తున్నారు. "ఇండోసోల్ కు ఇళ్ళు ఇవ్వకపోతే బలవంతంగా అయినా తీసుకుంటారు. ఇవ్వని వారి ఇళు ్ళ జెసిబితో కూలదోస్తారు ఇవ్వని వారిపై పోలీస్ కేసులు పెడతారు." అని మా గ్రామంలో వచ్చిన బెదిరిస్తున్నారు. మా గ్రామానికి చెందిన చాలా మంది విద్యా ఉద్యోగాల నిమిత్తం ఇతర ప్రాంతాలలో ఉండడం మేము లేని సమయంలో తల్లిదండ్రులను బయపెట్టి బలవంతంగా సర్వే చేయడం అన్యాయమన్నారు.

**కలెక్టర్‌కి తెలియజేసిన విన్నపాలు :**

ఇండోసోల్ కు మా ఇళ్ళు భూములు ఇవ్వము. మా గ్రామం ఎట్టిపరిస్థితులల్లో ఖాళీ చేయమన్నారు. అదేవిదంగా ఇండోసోల్ కొరకు మా గ్రామాన్ని తరలించేందు ఎటువంటి అధికారిక చర్యలు మా గ్రామంలో చేపట్టరాదని, మేము ఇండోసోల్‌కు పరిశ్రమ ఏర్పాటుకు అబివృద్ధికి వ్యతిరేఖం కాదు. అబివృద్ధి పేరుతో అభివృద్ధి చెందిన పచ్చిని మా కరేడు గ్రామాన్ని విచ్ఛిన్నం చేయడాన్ని వ్యతిరేఖిస్తున్నామన్నారు. పంటలు పండని బీడు భూములు జిల్లాలో వేల ఎకరాలు ఉన్నాయి. అక్కడ ఈ ఇండోసోల్ నిర్మించి మా కరేడు గ్రామాన్ని ఇక్కడ ఉన్న పచ్చని పర్యావరణాన్ని, మా సంతోషకరమైన జీవన విదానాన్ని ఇలాగే ఉంచాలన్నారు. మా గ్రామంలో ఉన్న 30యాక్ట్ ను, రైతులు ప్రజలపై , మాకు మద్దతు తెలిపిన ప్రజా సంఘాల నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉప్పరపాలెం గ్రామస్తులు గంజి చిన కోటేశ్వరరావు, గంజి ప్రసాద్, గంజి అభిషేక్, గంజి శ్రీను, కొట్టే మాలకొండయ్య, గంజి రమణమ్మ, పిచ్చమ్మతో పాటు ప్రజా సంఘాల నాయకులు జీవీబీ కుమార్, జి వెంకటేశ్వర్లు, విజయ్, సిఎస్ సాగర్, ఆర్ మోహన్, కే నాంచార్లు, ఎం సుభాను ఉన్నారు. ఉప్పరపాలెం దళితులకు, కరేడు రామకృష్ణాపురం గిరిజనులు కత్తి కొండయ్య, యేసు రాణి, సురేంద్ర, శిరీష, అర్చన, తదితరులు సంఘీభావం తెలిపారు.








# సేంద్రీయ ఎరువులు వాడుదాం రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గిద్దాం

## ప్రకృతిని కాపాడుకుందాం

(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, సెప్టెంబర్ 11)



మండల కేంద్రమయిన తర్లుపాడు గ్రామంలో గల మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ బుర్రి చంద్రశేఖర్, తహసీల్దార్ కె కె కిషోర్, వ్యవసాయ అధికారి జ్యోష్న దేవి అధ్యక్షతన జిల్లా బీసీ వెల్ఫేర్ తర్లుపాడు మండల స్పెషల్ ఆఫీసర్ ఎస్ నిర్మల జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన యూరియా ఔట్రిచ్ మరియు నల్ల బర్లీ నిషేధం, భూసారం వి ఆర్ ఓ లు, పంచాయితీ కార్యదర్సులు, వి ఏ ఓ లకు, ఎరువుల దుకాణాదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ ఎస్ నిర్మల జ్యోతి మాట్లాతు యూరియాను అధికంగా ఉపయోగించడం వల్ల నేల సారం తగ్గడం, ఆమ్లత్వం పెరగడం, వాయు కాలుష్యం, నీటి కాలుష్యం, నేలలోని ఉపయోగకరమైన సూక్ష్మజీవులకు నష్టం కలగడం వంటి నష్టాలున్నాయి. దీనివల్ల క్రమ క్రమేనపంట దిగుబడి తగ్గి, రైతుల పెట్టుబడులు పెరుగుతాయి. యూరియాను ఎక్కువగా వాడితే నేల ఆమ్ల స్వభావాన్ని సంతరించుకుంటుంది, దీనివల్ల నేల సారం తగ్గి భవిష్యత్తులో పంట దిగుబడులు తగ్గుతాయి. అధిక స్థాయి పి హెచ్ కారణంగా మొక్కలపై యూరియా హానికరమైన ప్రభావాలను చూపుతుంది, ముఖ్యంగా పొడి పరిస్థితులలో ఇది మరింత తీవ్రంగా ఉంటుంది. పంట ఏపుగా పెరగడానికి యూరియాను అధికంగా వాడితే, దీర్ఘకాలంలో దిగుబడులు తగ్గి పెట్టుబడులు పెరుగుతాయి. పండ్ల తోటలలో యూరియాను ఎక్కువగా వాడితే చెట్లు చనిపోయే ప్రమాదం ఉంది. ఈ నష్టాల వల్ల రైతులు ప్రత్యామ్నాయంగా సేంద్రీయ ఎరువుల వైపు దృష్టి సారించాలని తెలిపారు అనంతరం ఏఓ జ్యోష్న దేవి మాట్లాడుతూ నల్ల బర్లీ పొగాకు సాగును నిషేదించారని, నర్ల బర్లీ పై ఆసక్తి ఉన్నవారు అటు వెళ్లకుండా యూరియాను అధికంగా ఉపయోగించడం వల్ల నేల సారం తగ్గడం, ఆమ్లత్వం పెరగడం, వాయు కాలుష్యం, నీటి కాలుష్యం, నేలలోని ఉపయోగకరమైన సూక్ష్మజీవులకు నష్టం కలగడం వంటి నష్టాలున్నాయి. దీనివల్ల క్రమ క్రమేనపంట దిగుబడి తగ్గి, రైతుల పెట్టుబడులు పెరుగుతాయి. యూరియాను ఎక్కువగా వాడితే నేల ఆమ్ల స్వభావాన్ని సంతరించుకుంటుంది, దీనివల్ల నేల సారం తగ్గి భవిష్యత్తులో పంట దిగుబడులు తగ్గుతాయి. అధిక స్థాయి పీహెచ్ కారణంగా మొక్కలపై యూరియా హానికరమైన ప్రభావాలను చూపుతుందన్నారు. ముఖ్యంగా పొడి పరిస్థితులలో ఇది మరింత తీవ్రంగా ఉంటుంది. పంట ఏపుగా పెరగడానికి యూరియాను అధికంగా వాడితే, దీర్ఘకాలంలో దిగుబడులు తగ్గి పెట్టుబడులు పెరుగుతాయి. పండ్ల తోటలలో యూరియాను ఎక్కువగా వాడితే చెట్లు చనిపోయే ప్రమాదం ఉంది. ఈ నష్టాల వల్ల రైతులు ప్రత్యామ్నాయంగా సేంద్రీయ ఎరువుల వైపు దృష్టి సారించాలని తెలిపారు.అనంతరం ఏఓ జ్యోష్న దేవి మాట్లాడుతూ నర్ల బర్లీ పొగాకు సేద్యం ని నిషేదించారని నర్ల బర్లీ సాగుకు రైతులు వెళ్లకుండా మెట్ట పైరు వేసేందుకు ఆశక్తి చూపాలని అన్నారు, బయో ఫర్టిలైజర్ ని వాడాలని కెమికల్ ఫర్టిలైజర్ వాడకాన్ని తగ్గించాలని భూసారం తగ్గకుండా ఉండాలంటే సేంద్రీయ ఎరువులను వాడాలని తెలిపారు ప్రకృతి వ్యవసాయం చేసేందుకు రూ.500లతో అన్ని రకాల నవ దాన్యాల విత్తనాలతో వ్యవసాయం ద్వారా లాభాన్ని పొందోచ్చు అని తెలిపారు రైతులకు గ్రామాల్లో అధికారులు ప్రకృతి వ్యవసాయం సేంద్రియ ఎరువుల వాడకం వల్ల ప్రయోజనాలు రసాయన ఎరువుల వల్ల కలిగే నష్టాలను రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమం లో తర్లుపాడు మండలం లోని పంచాయతీ కార్యదర్సులు, వి ఆర్ ఓ లు, వీఏఓలు, ఎరువుల దుకాణాదారులు పాల్గొన్నారు.




# మరణించిన అటవీ సిబ్బందికి ఘన నివాళి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 11)

జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా డిడిపిటి మార్కాపురం సందీప్ కృపాకర్ డీడీ పీటీ కాంప్లెక్స్‌లో అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్ఛంలు అందించి విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి స్మగ్లర్ చేతిలో దురదృష్టవశాత్తు మరణించిన అటవీ సిబ్బంది కి ఘనంగా నివాళులర్పించారు. మార్కాపూర్ అటవీ సిబ్బంది అమరవీరుల సేవలను ఆదర్శంగా తీసుకొని తొందరపాటు లేకుండా అధికారుల ఆదేశాములతో ఒకరిగా కాకుండా గ్రూపుగా వెళ్లి సమస్య వచ్చినపుడు ప్రణాళికతో నడుచుకొని చట్టప్రకారంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాణాలు చాలా విలువైనవి. తన మీద ఆధారపడిన కుటుంబంని గుర్తుంచుకొని జాగ్రత్తగా విధులను నిర్వహించాలన్నారు. ఎవరు తొందరపాటు పనులు చేయకుండా ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని హితవు పలికారు. సిబ్బందికి ఎదుర్కొనే సమస్యలు అన్ని తన దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరిస్తాను అని తెలిపారు.

# ఏఎంసీ చైర్మన్ సుబ్బారావుకు మంత్రి అచ్చెన్న అభినందన



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, సెప్టెంబర్ 11)

ఎర్రగొండపాలెం ఏఎంసీ చైర్మన్ చేకూరి సుబ్బారావును రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు అభినందించారు. ఎర్రగొండపాలెం ఏఎంసీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టాక మొదటి సారి మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో మంత్రి అచ్చెన్నను సుబ్బారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుబ్బారావుకు శాలువా కప్పి మంత్రి అభినందించారు. కష్టపడి పనిచేసే వారిని గుర్తించి పార్టీ పదవులు ఇస్తుంది అనడానికి సుబ్బారావు నిదర్శనం అని అన్నారు. కూటమి ప్రభుత్వంపై రైతులు పెట్టుకున్న ఆకాంక్షల మేరకు పనిచేసి మంచిపేరు సాధించాలని చేకూరికి మంత్రి సూచించారు. అచ్చెన్నాయుడుని కలిసి వారిలో ఎర్రగొండపాలెం నియోజకవర్గం ఐటీ ప్రొఫెషనల్స్ సభ్యులు కందుల మల్లికార్జున రెడ్డి, మేడికొండ శ్రీనివాస్, సీఏ పడిదపు వెంకట్రావు, తదితరులు ఉన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు చిరు సత్కారం



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, సెప్టెంబర్ 11)

తర్లుపాడు మండల కేంద్రం అయిన తర్లుపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు యం.సుధాకర్ అధ్యక్షతన పాఠశాలలో తర్లుపాడు మండలంలో మండల స్థాయిలో ఉత్తమ అవార్డు గ్రహీతలకు అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డిప్యూటీ డిఈఓ శ్రీనివాసరావు, మార్కాపురం యంఈఓ సుబ్రహ్మణ్యం విచ్చేసారు. ఉత్తమ అవార్డు గ్రహీతలు కె.బ్రహ్మానందం, తర్లుపాడు జడ్పిహెచ్ ఎస్, పఠాన్ రెహ్మాన్ ఖాన్ , జడ్పిహెచ్ ఎస్ తుమ్మలచెరువు,చేగిరెడ్డి రామిరెడ్డి ఎల్ హెచ్ ఎస్ తర్లుపాడు,పెరుమాళ్ళ కోటిమోహన్ జడ్పిహెచ్ ఎస్ చెన్నారెడ్డి పల్లి,వి లక్ష్మి కుమారి జడ్పి హెచ్ ఎస్ కేజీ పాడు,జి రవికుమార్ జడ్పి హెచ్ ఎస్ తాడివారి పల్లి,కె నరసింహులు, జడ్పి హెచ్ ఎస్ నాగేళ్ళముడుపు,పి సంధిప్తి కెజిబివి కెజిపాడు,కె మురళి మోహన్ జడ్పి హెచ్ ఎస్ మీర్జపేట,జి రాజగోపాల్ జడ్పిహెచ్ ఎస్ పోతలపాడు, పాఠశాల ఉత్తమ అవార్డు గ్రహిత లు అయిన ఉపాధ్యాయులకు అవార్డు తో మెమంటో తో శాలువాతో పూల మాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం గురువు యొక్క గొప్పతనాన్ని విద్యార్థులు అన్ని రంగాలలో రాణించెందుకు నిస్వార్ధంగా అందిస్తున్న జ్ఞాన బోధన గురించి తెలియజేసారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీలోకి భారీ చేరికలు

## ఎమ్మెల్యే ఇంటూరి సమక్షంలో పార్టీలో చేరిన 32 వైసిపి కుటుంబాలు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 11)





కందుకూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చేస్తున్న అభివృద్ధి పనులకు, ఆయన నాయకత్వానికి ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి తెలుగుదేశం పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి. కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం వలేటివారిపాలెం మండలం, అంకభూపాలపురం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు బక్కమంతుల మాల్యాద్రి, గ్రామ పార్టీ అధ్యక్షుడు చెంచు శ్రీనివాసులు, డీలరు పంది లక్ష్మీనారాయణ బూత్ కమిటీ నెంబరు బత్తుల సైదులు, ప్రగడ తిరుపాలు ప్రగడ అనంతయ్య, పంది మాల్యాద్రి ఆధ్వర్యంలో వడ్డేపాలెం గ్రామానికి చెందిన 32 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పార్టీలో చేరిన నూతన సభ్యులకు పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు విసిగిపోయారని, అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ప్రజలు గట్టిగా నమ్ముతున్నారని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. పార్టీలో కొత్తగా చేరిన ప్రతి కార్యకర్తకు తగిన గౌరవం, గుర్తింపు లభిస్తాయని, అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన కుటుంబ సభ్యులు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇంటూరి నాగేశ్వరరావు చేస్తున్న అభివృద్ధి పనులను చూసి, ఆయన నాయకత్వంపై పూర్తి విశ్వాసంతో తెలుగుదేశం పార్టీలో చేరామని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో బత్తుల రమణయ్య, బండారు సీతారాములు, బండారు బ్రహ్మయ్య, బత్తుల వెంకటరత్నం, తమ్మిశెట్టి మాలకొండయ్య, బండారు శ్రీను, బండారు శేషగిరి , బత్తుల రాము, బండారు వెంకటేశ్వర్లు, బండారు వెంకట్రామయ్య, బండారు ప్రసాద్, బండారు కొండయ్య, బత్తుల చినరాములు , బండారు సూర్యనారాయణ, కుంచాల శ్రీను, కుంచాల అంకమ్మరావు, బండారు చిన్న వెంకటేశ్వర్లు, తమ్మిశెట్టి రమణయ్య, బత్తుల చిరంజీవి, బత్తుల గోపి, బత్తుల సీతారాములు, తమ్మిశెట్టి పుల్లయ్య , బండారు రంజాన్, ఉండారు ఖాజావలి, బండారు హజరత్, బండారు వంశీ, బండారు ప్రసాద్, తమ్మిశెట్టి ముత్యాలరాజు, బత్తుల శివ, బత్తుల బ్రహ్మేంద్ర, బత్తుల శేషగిరి, బత్తుల గురవయ్య, బత్తుల రాజమోహన్ కుటుంబాల వారు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు, అభిమానులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్ ప్రదేశం, పరిసరాలు శుభ్రంగా ఉండాలి

## జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 11)


పేద వారు భోజనం చేసే అన్నా క్యాంటిన్ ప్రదేశం, పరిసరాలు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, సిబ్బందిని ఆదేశించారు. గురువారం రాత్రి జాయింట్ కలెక్టర్ గోపాలక్రిష్ణ ప్రకాశం భవనం ఎదురుగా వున్న అన్నా క్యాంటిన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి, భోజన ఏర్పాట్లను పరిశీలించి పేద వారు భోజనం చేసే అన్నా క్యాంటిన్, ప్రదేశం పరిసరాలు శుభ్రంగా వుండేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ భోజనం చేస్తున్న ప్రజలతో మాట్లాడుతూ మీరు ఏమి పని చేస్తున్నారు, భోజనం ఎట్లా వున్నది తదితర వివరాలను ఆరా తీసారు. ఆవరణలో పారిశుధ్యం, ప్లేట్ లు వేడినీళ్ళతో శుభ్రం చేయడం, ఆహార నాణ్యత ఉండేలా చూడాలని, ఎటువంటి ఫిర్యాదులకు అవకాశం లేకుండా పనిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు సంబంధించి మీడియా ప్రతినిధుల విజ్ఞప్తిని పురస్కరించుకొని అన్నా క్యాంటిన్ ప్రక్కన వున్న ప్రదేశాన్ని జాయింట్ కలెక్టర్ గోపాలక్రిష్ణ పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ వెంట ఒంగోలు ఆర్డిఓ లక్ష్మి ప్రసన్న, మునిసిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు, తహసిల్దార్ మధుసూదన్‌రావు, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలు మార్కెట్ యార్డ్ మెంబర్‌గా పప్పు శ్రీనివాసరావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 11)



తెలుగుదేశం పార్టీలో నిబద్ధత కలిగిన కార్యకర్తగా పనిచేసి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఆదేశాల మేరకు 27వ డివిజన్ లో అధ్యక్షులుగా డివిజన్‌లో జరిగే అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని, దామచర్ల సూచించిన దారిలో నడుచుకుంటూ, దామచర్ల ఆశీస్సులతో డివిజన్‌లో నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ, సమస్య ఉందని వచ్చిన వారికి సమస్య లు తీరుస్తు ప్రజల మన్ననలు పొందిన పప్పు శ్రీనివాసరావుకి ఒంగోలు మార్కెట్ యార్డ్ కమిటీలో మెంబర్‌గా రావటం చాలా సంతోషంగా ఉందని, ఈ అవకాశం కల్పించిన దామచర్ల జనార్ధన్‌కి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి 27వ డివిజన్ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



# ఎరువులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు అమ్మేలా పర్యవేక్షణ

## జిల్లా రెవిన్యూ అధికారి బి చిన్న ఓబులేసు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 11)




జిల్లాలో ఏ ఒక్క రైతుకు ఎరువులు అందలేదనే సమస్య తలెత్తకుండా అన్ని రకాల ఎరువులను అందుబాటులో ఉంచి ప్రభుత్వ నిర్ణయించిన ధరలకు అమ్మేలా జిల్లా వ్యాప్తంగా నిరంతరం పర్యవేక్షించేందుకు ప్రత్యేక టాస్కోఫోర్స్ బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా రెవిన్యూ అధికారి బి చిన్న ఓబులేసు తెలిపారు. జిల్లా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రసాయ ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకంవైపు మొగ్గుచూపాలంటూ అవుట్ రిచ్ ప్రోగ్రాంలో భాగంగా జిల్లా కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ వద్ద అవగాహన ర్యాలీని డిఆర్ఓ ప్రారంభించారు. ర్యాలీ ప్రధాన వీధుల గుండా నిర్వహించిన అనంతరం చర్చి కూడలిలో మానవహారం నిర్వహించారు. జిల్లాలో ఎక్కడ ఎరువులు కొరత రాకుండా అమ్మకాలు పారదర్శకంగా చేపట్టిన జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టిందని తెలిపారు ప్రభుత్వ లెక్కల ప్రకారం జిల్లాకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందన్నారు. జిల్లాలో బ్లాక్ బెర్రీ పొగాకు సాగును నిషేధించామని దీన్ని రైతుల అవగాహన చేసుకుని ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలని తెలిపారు. దర్శి ప్రాంతంలో సాగరాయకట్టు పరిధిలో వరి సాగు చేస్తున్నారని వారికి అవసరమైన మేరకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. జిల్లాలో సాగుకు 4800 మెట్రిక్ టన్నులు యూరియా అవసరం కాగా జిల్లాలో 4 వేల మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయని, అవసరం మేరకు ఎరువులు అందుబాటులో ఉంచుతామని తెలిపారు బ్లాక్ బెర్రీ పొగాకు సాగును నిషేధించామని ఎవరు సాగు చేయవద్దని తెలిపారు. కార్యక్రమంలో ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, ఒంగోలు పట్టణ డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావు, ఒకటో పట్టణ సీఐ నాగరాజు, ప్రకృతి వ్యవసాయం డిపిఎం సుభాషిణి, ఒంగోలు ఏడిఏతో పాటు వివిధ మండలాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.





On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com